


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 22-05-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 218 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నేడు నింగిలోకి పీఎస్ఎల్వీ-సీ46

- ఉగ్ర కదలికలపై నిశిత దృష్టి
- దేశ సరిహద్దులపై పహారా
- వ్యవసాయ, అటవీ రంగాలపై సమాచార సేకరణ
- ఇది ఐదేళ్లపాటు పనిచేస్తుంది
- ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడి



శ్రీహరికోట (సూళ్లూరుపేట): దేశ సరిహద్దుల్లో ఉగ్రవాద స్థావరాలు, వారి కదలికలపై నిశిత దృష్టి సారించే రీశాట్-2బీ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నెల్లూరు జిల్లాలోని తరువాయి 2లో..

## ఏపీని హడలెత్తించనున్న వడగాడ్పులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ వడగాడ్పుల తీవ్రత పెరగనుందని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ(ఆర్టీజీఎస్) వెల్లడించింది. ఈనెల 25 నుంచి 29 వరకు తీవ్రస్థాయిలో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని ఆర్టీజీఎస్ అధికారులు తరువాయి 2లో..

## కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

- అన్ని ఏర్పాట్లు పూర్తి
- హైదరాబాద్ సీపీ అంజనీకుమార్

హైదరాబాద్ : ఎన్నికల ఫలితాల రోజు ఎలాంటి అవాంతరాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ తెలిపారు.

తెలంగాణ లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ గురువారం జరగనుందని, అన్ని కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు ఉందని తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లను చేశామని, ఫలితాల తర్వాత ఎలాంటి విజయోత్సవాలకు, సంబరాలకు అనుమతి లేదన్నారు. 144 సెక్షన్ అమలు ఉన్నందున కౌంటింగ్ సెంటర్ల నుంచి 100 మీటర్ల లోపు సిబ్బంది మినహా ఎవరిని అనుమతించమని తెలిపారు.

వేసవికాలం దృష్ట్యా కౌంటింగ్ సిబ్బందికి మంచినీరు, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేశామన్నారు.





## ఢిల్లీలో భాజపా నేతల కీలక భేటీ

### భవిష్యత్తు కార్యాచరణపై చర్చ

ఢిల్లీ: ఎన్డీయే కూటమి నేతలకు భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విందు ఇచ్చారు. ఢిల్లీలోని అశోకా హోటల్‌లో ఇచ్చిన ఈ విందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, భాజపా ముఖ్యనేతలతో పాటు పలువురు ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత తొలిసారి జరిగే ఈ ఎన్డీయే పక్షాల భేటీకి జేడీయూ నేత నితీశ్‌కుమార్, అన్నాడీఎంకే నేత, తమిళనాడు సీఎం పళనిస్వామి, ఎల్జేపీ అధ్యక్షుడు రాంవిలాస్ పాసవాన్, అప్నాదల్ నేత అనుప్రియ పాటిల్, శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేతో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఎన్నికల ఫలితాల అనంతరం చేపట్టాల్సిన వ్యూహాలపై ప్రధానంగా చర్చించనున్నారు. ఎన్డీయేకు అనుకూలమైన ఫలితాలు వస్తాయంటూ ఎగ్జిట్ పోల్స్ స్పష్టంచేసిన నేపథ్యంలో మెజార్టీకి కావాల్సిన తరువాయి 2లో..

## బాబు ఓడిపోవడం ఖాయం

### తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

### వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు



విశాఖపట్నం: ఏపీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో లక్ష శాతం ఓడిపోవడం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు జోస్యం చెప్పారు. మంగళవారం దాడి వీరభద్రరావు విలేకరులతో మాట్లాడుతూ.. ఓడిపోవడం ఖాయమని తెలిసే దేశమంతా తీర్థయాత్రలు చేస్తున్నారని విమర్శించారు.

పిలవని పేరంటానికి చంద్రబాబు నాయుడు వెళ్లడమే కాకుండా తాను ఏదో సాధించేస్తానని ప్రజలను నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

చంద్రబాబు అందరి దగ్గరకు వెళ్లి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని దుయ్యబట్టారు.




## వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపులో ఈసీకి ఉన్న అభ్యంతరమేంటి?

### ఈవీఎంలపై ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోరా!?

### తెదేపా అధినేత చంద్రబాబు



ఢిల్లీ: 5 శాతం వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపులో ఏమైనా సమస్యలు ఎదురైతే ఆ అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం స్లిప్పులను లెక్కించాలని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఈసీకి ఉన్న అభ్యంతరమేంటని ఆయన ప్రశ్నించారు. ఎన్డీయేతర పక్షాల నేతల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా ఈవీఎంల పనితీరుపై ఈసీకి ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. పోలింగ్‌లో పారదర్శకత, ప్రజల్లో విశ్వాసం కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అని చెప్పారు. ఈ విషయంలో మాజీ ఎన్నికల కమిషనర్లు సైతం సమర్థిస్తున్నారన్నారు. బాధ్యతగల రాజకీయ పార్టీ ప్రతినిధులుగా తాము పోరాడుతున్నామని చెప్పారు. ఒక్క రక్త పరీక్షతో శరీరంలో ఉన్న జబ్బు బయటపడదు. మొత్తం స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. ఇది కూడా అలాంటిదే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్ కార్యాచరణపై అన్ని విపక్ష పార్టీలతో మళ్లీ చర్చించి ఎలా నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈవీఎంల్లో లోపాలున్నాయని.. ఏ పార్టీకి ఓటు వేసినా ఒకే పార్టీకి పడుతోందని ఈసీ దృష్టికి తీసుకెళ్లినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత గులాంనబీ ఆజాద్ తెలిపారు. ఈవీఎం, వీవీప్యాట్ స్లిప్పుల్లో తేడా వస్తే అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మొత్తం ఓట్లు లెక్కించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. గత నెలన్నర రోజులుగా రాతపూర్వకంగా అనేక ఫిర్యాదులు చేసినా ఈసీ స్పందించడం లేదని కాంగ్రెస్‌కు చెందిన మరో నేత అభిషేక్ మను సింఘ్వీ ఆరోపించారు. 100శాతం వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించాలనేదే తమ ప్రధాన డిమాండ్ అని ఆయన వివరించారు.

## దేశాన్ని భ్రష్టపట్టించారు

- ఓటమిని అంగీకరించలేకే.. ఈవీఎంలపై నెపం
- వైకాపా అధికార ప్రతినిధి అంబటి రాంబాబు



అమరావతి: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టీడీపీ నేతల అవినీతి స్కాంలను బయటపెడతామని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. ఐదేళ్ల పాలనలో వ్యవస్థల్నీ చంద్రబాబు భ్రష్టు పట్టించారు తరువాయి 2లో..



## జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని ప్రత్యేక పూజలు



భీమునిపట్నం : ఎన్నికల ఫలితాలు మరో రెండు రోజుల్లో వెలువడునున్న నేపథ్యంలో ఆంధ్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, భీమిలి వై.సి.పి అసెంబ్లీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం.వి.వి సత్యనారాయణ లు అఖండ మెజారిటీ తో గెలవాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటూ మంగళవారం భీమిలిలో వై.సి.పి యువజన విభాగం ఆధ్వర్యంలో నూకలమ్మవారి దేవాలయం మరియు నర్సింహ స్వామి దేవాలయాల వద్ద 101 కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిల్లా వంశీ క్రిష్ణ రెడ్డి ,ఆర్. ప్రభాకర్ నాయుడు, భాకి చంద్రశేఖర్ రెడ్డి, చెన్న అశోక్, పాసి వినోద్, సాసరపు కిరణ్ ,బర్రి రాజు ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత

భీమునిపట్నం : పిబ్రవరిలో దక్షిణ బారత హిందీ ప్రచార సభ చెన్నై వారు నిర్వహించిన హిందీ పరీక్షలలో శత శాతం ఫలితాలను సాధించారని ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ క ృష్ణారావు తెలిపారు,ఈ పరిక్షలకు హాజరు ఆయన విద్యార్థిని విద్యార్ధులకు స్థానిక పండిట్ నెహ్రు ఉన్నత పాటశాలలో ఉచితంగా శిక్షణా తరగతులను నిర్వహించి విద్యార్ధులకు తోడ్పాటు అందించారు.ఆయనను వవిద్యార్ధులను భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, కాళ్ళ సూర్య రామక ృష్ణారావు తదితరులు అభినందించారు.

# ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

### మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నంః ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. మంగళవారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మంత్రి అయ్యన్న మాట్లాడుతూ మోదీ కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఫారం-7 ఉపయోగించి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఓట్లు తొలగించడానికి ప్రయత్నం చేశారన్నారు. తెలంగాణ ఎన్నికల్లో ఈ ఫారరా7 ఉపయోగించి 25 లక్షల కోట్లను తొలగించారని, అదే పద్దతిని ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉపయోగించి 9లక్షల50 వేల ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారన్నారు. ఓట్ల తొలగింపుపై తనే ఎన్నికల కమిషన్‌కు స్వయంగా తానే వెళ్లి వినతి పత్రం అందజేశానన్నారు. ఈసీ ఆదేశాల మేరకు తాను నర్సీపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, దాని పై కేసు కూడా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసు పురోగతి పై కలెక్టర్‌కి లేఖ రాసిన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో రీపోలింగ్ పెట్టడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పోలింగ్ అయిన 24 గంటల లోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే రీపోలింగ్ నిర్వహిస్తారని, కానీ పోలింగ్ జరిగిన 35 రోజుల తర్వాత రీపోలింగ్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కౌంటింగ్ కేంద్రాల వరకు అభ్యర్థులు సెల్‌ఫోన్ తీసుకోరాదని ఆదేశాలు జారీ చేశారన్నారు. కానీ కౌంటింగ్ అబ్జర్వర్ మాత్రం అనుమతించడం ఎంత వరకు సమంజసమన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత 17సి తప్పనిసరిగా ఏజెంట్లకు ఇవ్వాలన్నారు కానీ చాలా వరకు 17 సి ఇవ్వకపోవడం ఎన్నికల కమిషన్ వైఫల్యం అన్నారు. నర్సీపట్నం రిటర్నింగ్ అధికారిని 17సి ఎందుకు ఇవ్వలేదని అడుగ్గా తెలియదు సార్ అనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు జిల్లాలో 63,000 మందికి ఉండగా, కేవలం 37,603 మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారన్నారు. ఇంకా 41 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోలేదన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి వస్తే 2146 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా 1510 మంది మాత్రమే వినియోగించుకున్నారన్నారు. చోడవరం నియోజకవర్గానికి 1800 మందికి 1200, మాడుగుల నియోజకవర్గానికి 1870కి 1600మంది, విశాఖ వెస్ట్ 1263కి 640 మంది వినియోగించుకున్నారన్నారు. గంజాయి పై ఉక్కుపాదం మోపుతామని పోలీసు అధికారులు పత్రికల్లో టీవీ ఛానల్ పబ్లిసిటీ ఇవ్వడమే తప్ప వాస్తవానికి గంజాయి అక్రమ రవాణాదారుల పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గంజాయి రవాణాకు చేసే వారు ఎక్కువగా విద్యార్థులను ఉపయోగించడం ద్వారా వారిని స్మగ్లర్లుగా తయారు చేస్తున్నారన్నారు. గంజాయి సప్లై చేసే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, పోలీసులు, ఎక్సైజ్ వారు అందరికీ తెలిసిన ఎందుకు వారిని కాపాడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దీనిపై అన్ని పార్టీల నాయకులు మాట్లాడాల్సిన అవసరం ఉందని, అన్ని పార్టీలు కలిసి గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టే విధంగా పోలీస్‌శాఖ పైన ఎక్సైజ్ శాఖ పైన ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారులు వ్యవహరించిన తీరుపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. గంజాయి రవాణాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వచ్చిన అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎవరైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విశాఖపట్నంలో రేవ్ పార్టీల పేరుతో విచ్చలవిడిగా మాదకద్రవ్యాలు వాడుతున్నప్పటికీ పోలీసులు వెళ్లిన కానీ వారిపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో పత్రికా ముఖంగా తెలియపరచాలి అన్నారు. రేవ్‌పార్టీ పెట్టిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, వారికి మాదక ద్రవ్యాలు ఎలా వచ్చాయి, ఎవరు ఇచ్చారు అనే వాటిపై సమాధానం తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు ఎగ్జిట్‌పోల్స్‌తో ప్రజలను తప్పుదోవ పట్టించడం సమంజసం కాదన్నారు. టీడీపీకి కసిగా ఓట్లు వేశారన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి వార్షిక మహోత్సవాలు



విశాఖ సిటీ: ఆర్టీసీ కాంప్లెక్స్ దరి గొల్లలపాలెంలో వెలసియున్న పోలమాంబ అమ్మవారి 30వ సంవత్సర మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు పివిఎస్. ప్రసాద్, పల్ల రామక ృష్ణలు మాట్లాడుతూ ప్రతి ఏటా పోలమాంబ అమ్మవారి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహోత్సవాల్లో భాగంగా భక్తులందరికీ సకల సదుపాయాలు కల్పించామన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పోలమాంబ అమ్మవారి కి పేరు ప్రతిష్టలు నలుదిశలా వ్యాపించి ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రసాద వితరణ, మజ్జిగ, పులిహార పంపిణీ చేశారు. బుర్రకథలు, సాముగరిడీలు, పులివేషాలు, ఆర్కెస్ట్రాలు విద్యుత్ దీపాలంకరణ లు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంకర్, జగన్మోహన్, రమేష్ నాయుడు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 30న మెగా రక్తదాన శిబిరం

రోలుగుంటః ఈ నెల 30న నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు సిఐటియు మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి తెలిపారు.

మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఐటియు 50వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా డివిజన్ స్థాయిలో నర్సీపట్నంలో నిర్వహించనున్నామన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన కార్మిక, ఉద్యోగ, విద్యార్థులు హాజరై ప్రాణదాతలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేద్దాం, మరో ప్రాణాన్ని కాపాడదాం అంటూ నినదించారు.

# వైద్యాధికారి బదిలీ నిలిపివేయాలి

కొయ్యూరుః డౌనూరు పిహెచ్‌సిలో వైద్యాధికారిగా పని చేస్తున్న వరప్రసాద్ తాత్కాలిక బదిలీని వెంటనే నిలిపివేయాలంటూ గదబపాలెం, చిట్టింపాడు మాజీ సర్పంచ్‌లు నీలాపు సూరిబాబు, దారబాబు, ఉప సర్పంచ్ రాజుబాబు, డౌనూరు, గదబపాలెం, చిట్టింపాడు, డౌనూరు పంచాయతీ లకు చెందిన గ్రామ పెద్దలు అప్పారావు, రామ్మూర్తి, వెంకటేష్, రాజుబాబు, వెంటకేశ్వర్లు తెలిపారు. ఆసుపత్రికి నియమించిన వైద్యాధికారిని వేరే ఆసుపత్రికి ఎలా బదిలీ చేస్తారని ప్రశ్నించారు. వైద్యాధికారి వరప్రసాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. తాత్కాలిక బదిలీని నిలిపివేసేందుకు ఐటిడిఎ పిఒ చర్యలు చేపట్టాలని కోరారు.

# బెల్టుషాపులు నిర్వహిస్తే జైలు శిక్షే

నాతవరంః బెల్టుషాపులు నిర్వహిస్తే జైలు శిక్ష పడుతుందని నాతవరం తహశీల్దార్ లక్ష్మణప్రసాద్ హెచ్చరించారు. మండలంలో మద్యం బెల్టుషాపులు నిర్వహిస్తున్న 35 మందిపై ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఎక్కడైనా మద్యం బెల్టుషాపు నిర్వహించినా విక్రయాలు జరుపుతూ పట్టుబడినా చట్టరీత్యానేరమని తెలిపారు. కేసులు నమోదైన నిర్వాహకులకు రూ.50వేల జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్ష పడుతుందన్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తూ పట్టుబడితే ఆ బడ్డీలను తొలగిస్తామని హెచ్చరించారు.

## జాతీయ కవి సమ్మేళనంలో శ్రావ్యకు పురస్కారం

యలమంచిలి రూరల్ః రాజమండ్రి స్వర్ణభారతి సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ శతకవి సమ్మేళనంలో యలమంచిలికి చెందిన పెద్దింటి శ్రావ్యకు పురస్కారం ప్రధానం చేశారు.

కవి సమ్మేళనంలో శ్రావ్య ఏదాటిగా కవితలు ఆలపించి అందరి ప్రశంసలు పొందారు. ఆమె ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యుడు కె.ప్రతాప్, సంస్థ అధ్యక్షుడు డి.రాజారావు శ్రావ్యను సత్కరించారు.

# స్థానిక ఎన్నికలకు ఓటర్ల జాబితాలు సిద్ధం

రావికమతంః స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అన్ని పంచాయతీల్లో ఓటర్ల జాబితాలు నోటీసు బోర్డులో వేలాడదీశామని ఈవోపిఆర్‌డి ఒ.మహేష్ తెలిపారు. మండలంలోని 24 పంచాయతీ కార్యాలయాల వద్ద ఓటర్లు జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ జాబితాపై అభ్యంతరాలు ఉన్న యెడల నేరుగా రెవెన్యూ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మండలంలో 54,732 మంది ఓటర్లు ఉన్నారని ఆయన చెప్పారు.

# పాఠ్య పుస్తకాలు సిద్ధం

### మండల విద్యాశాఖాధికారి ఎంఎస్ఎస్.మూర్తి

యలమంచిలి రూరల్ః ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు మండల కేంద్రానికి చేరుకున్నాయి.

ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు 22వేల పుస్తకాలు వచ్చాయని మండల విద్యాశాఖాధికారి ఎంఎస్-ఎస్.మూర్తి తెలిపారు.

అన్ని పాఠశాలలకు వీటిని పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన పుస్తకాలు త్వరలోనే వస్తాయని చెప్పారు. వీటిని స్థానిక మండల వనరుల కేంద్రం భవనంలో భద్రపరిచామన్నారు.

త్వరలో ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇచ్చి పాఠశాలలకు అందిస్తామన్నారు.

# లాసెట్‌లో వెంకట్‌కు 711వ ర్యాంకు

భీమునిపట్నం : న్యాయవాది వ ృత్తి కోసం విడుదలైన లాసెట్ ఫలితాలలో భీమిలి మండలం, మంగమారిపేట గ్రామానికి చెందిన వాసుపిల్లి వెంకట్ హాల్ టికెట్ నంబర్ (5935310618) మూడేళ్ల ఎల్.ఎల్.బి.విభాగంలో 711వ ర్యాంక్ సాధించారు.

గతంలో కూడా ఈయన ఆసెట్ లో 37వ ర్యాంక్ సాధించి ఎ.యు.క్యాంపస్ లో ఎం.కాం కూడా పూర్తి చేసారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేఖరులతో ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తనకు చదువు అంటే మక్కువ ఎక్కువ అని తెలిపారు.

క ృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలనని, చదువుతో పాటు చిన్న చిన్న కవితలు కూడా రాయనున్నట్లు తెలిపారు. అందుకే బిఇడి,డిఎడ్,ఎం.ఎ.పూర్తి చేసినట్లు తెలిపారు.

## సమాజంలో అవసరాలకు అనుగుణంగా విద్యనభ్యసించాలి



డాబాగార్డెన్స్: మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు పుస్తకాల్లోని చదువులకు పరిమితం కాకుండా ప్రపంచంలోని వివిధ రంగాల్లో వచ్చే మార్పులను గమనించి ప్రజల అవసరాలకు తగినట్లుగా కావలిసిన విద్యను అభ్యసించాలని ప్రముఖ నవలా రచయిత, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్. యండమూరి వీరేంద్ర నాద్ తెలియజేసారు. మంగళవారం ఉదయం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఆంధ్ర ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు కేవలం పుస్తకాల్లో ఉన్న చదువులకే పరిమితం అవుతున్నారని అన్నారు.

తమ చుట్టూ వున్న సమాజ పరిస్థితులను తెలుసుకోవడం, అవగాహన చేసుకోవడం ఆ సమస్యల పరిష్కారానికి సరైన నిర్ణయాలు తీసుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో బ్రెయిన్ లాబ్స్ ప్రిన్సిపల్ డేటా సైంటిస్ట్ హను ఎడ్లూరి మాట్లాడుతూ చిన్న చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

స్టూడెంట్ కనెక్ట్ కార్యక్రమాన్ని బ్రెయిన్ ల్యాబ్ సంస్థ,అయ్యన్న పౌండేషన్,ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ విద్యార్థుల కోసం విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు.

బ్రెయిన్ ల్యాబ్స్ కో ఫౌండర్ గ్రామ్ మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి నుంచి గ్రాట్యుటీ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఈ స్టూడెంట్ కనెక్ట్ కార్యక్రమం ఇప్పటికే హైదరాబాద్ విజయవంతమైందని అన్నారు.

విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయి కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అనేక అనుమానాలను నివ ృత్తి చేసుకున్నారని చెప్పారు.

తర్వాత చదువు, కెరీర్ ఎంపికలో వినూత్న పద్ధతులు, ఉద్యోగాల్లో ఉన్నతి సాధించేందుకు గల మార్గాల పై ఆయా రంగాల్లో నిపుణులు మార్గ నిర్దేశకం చేస్తారని తెలిపారు.ఈ స్టూడెంట్ కనెక్ట్ కార్యక్రమానికి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో ఆంధ్ర ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జి.సాంబశివరావు, గంపా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘరానా ఆర్థిక మోసగాడు రాజేష్ అరెస్ట్

- రెడ్ మ్యాగజైన్ కు 28 లక్షల రూపాయల టోకరా
- ఈ చీటింగ్‌లో డిసిసిబి మేనేజర్ ప్రమేయం



డాబాగార్డెన్స్: నమ్మక ద్రోహానికి, మోసానికి పాల్పడి తమ సంస్థ నిధులను గల్లంతు చేసిన మార్కెటింగ్ జనరల్ మేనేజర్ గుంటు రాజేష్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రెడ్ మ్యాగజైన్ మేనేజింగ్ డైరెక్టర్ తిప్పల చంద్ర మౌళి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010లో తన తల్లి తిప్పల విజయ కుమారితో కలసి పార్ట్నర్‌షిప్ చట్టం ప్రకారం రెడ్ మ్యాగజైన్ అనే మాస పత్రికను విశాఖ, హైదరాబాద్ సర్క్యులేట్ కేంద్రాలుగా చేసుకుని పత్రికను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తమ రెడ్ మ్యాగజైన్ సంస్థలో 2011లో గుంటు రాజేష్ అనే వ్యక్తి మార్కెటింగ్ జనరల్ మేనేజర్‌గా చేరి వ్యాపార ప్రకటనలు సేకరించి కస్టమర్ల వద్ద నుంచి వాటి బిల్స్ సేకరించడం చేస్తూ వుండే వారని తెలిపారు. ఇటీవల మా పత్రికకు వ్యాపార ప్రకటనలు ఇచ్చిన ఒక వ్యాపార సంస్థ నుంచి బాకీ వసూలు నిమిత్తం సంప్రదించగా ఆశ్చర్యకరమైన విషయాలు తమ ద ృష్టికి వచ్చాయని చెప్పారు. మార్కెటింగ్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రాజేష్, ద్వారకానగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్‌తో పాటు మరికొంతమంది బ్యాంక్ సిబ్బంది తో కలసి 28 లక్షల రూపాయల ఘరానా ఆర్థిక మోసం చేసినట్లు వెలుగు చూసిందన్నారు.


దీనిపై ఈ నెల 15న నగర పోలీస్ కమిషనర్ కు, త్రీ టౌన్ పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ఘరానా ఆర్థిక మోసానికి పాల్పడిన రాజేష్‌ను పోలీస్‌లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, ఇతర సిబ్బందిపై పోలీసులు చర్యలు తీసుకోవడానికి విచారణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రెడ్ మ్యాగజైన్ పత్రిక పేరున అసలు బ్యాంక్ ఖాతా తన పేరున, తన తల్లి పేరున జాయింట్‌గా వేరే బ్యాంక్‌లో ఉండగా నిందితుడు రాజేష్ ద్వారకా నగర్ డిసిసిబి బ్యాంక్‌లో రెడ్ మ్యాగజైన్ యజమానిగా తన పేరున దొంగ ఖాతాను తెరవడమే కాకుండా, నకిలీ ఫర్మ్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వడంతో పాటు తన ఇంటి అడ్రెస్ 60/4/ 26, ప్రకాష్ నగర్, మల్కాపురం, విశాఖపట్నం చిరునామాతో బ్యాంక్ ఖాతాను తెరవడం జరిగిందన్నారు. ఈ బ్యాంక్ లో తమకు ఎలాంటి ఖాతాలు లేవని వెల్లడించారు. రాజేష్ పేరున ఎటువంటి అధిక ృత పత్రం ఇవ్వనప్పటికి బ్యాంక్ మేనేజర్, ఇతర సిబ్బంది తో కలసి అక్రమంగా ఒక తప్పుడు ఖాతా ను స ృష్టించారని తెలిపారు.బ్యాంక్ మేనేజర్ అధికార దుర్వినియోగానికిపాల్పడి గుంటు రాజేష్ స ృష్టించిన నకిలీ ఫర్మ్ పత్రాలను ఆమోదించి,నకిలీ ఖాతా తెరవడానికి సహకరించారని,రెడ్ మ్యాగజైన్ కు సంబంధించి 28 లక్షల రూపాయల ను బ్యాంక్ మేనేజర్ గుంటు రాజేష్ తో కలసి దోచుకున్నారని ఆరోపించారు.

ఈ నకిలీ ఖాతా నుంచి కొంత సొమ్మును రాజేష్ తన సొంతానికి వినియోగించుకోగా, కొంత సొమ్ము బ్యాంక్ మేనేజర్ తన ఖాతాలోకి మళ్లించినట్లు పోలీసు విచారణలో వెల్లడైందన్నారు.వీరి పై పోలీసులు 420, 408 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని తెలిపారు. ప్రస్తుతం ఘరానా మోసానికి పాల్పడిన రాజేష్ ను పోలీసులు అరెస్ట్ చేసి జైల్ కు పంపించిన కారణంగా తమ సంస్థ నుంచి రాజేష్ ను తొలగించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో గుంటు రాజేష్ చేసే లావాదేవీలతో తమకు ఎలాంటి సంబంధం లేదని,ఎవరూ కూడా అతనితో ఎటువంటి లావాదేవీలు చేసి మోసపోవద్దని చెప్పారు.

### రోడ్డు విస్తరణకు చర్యలు

గొలుగొండః కేడిపేట నర్సీపట్నం మార్గంలో రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్అండ్‌బి జేఈ ప్రసాద్ తెలిపారు. ఈ రోడ్డు విస్తరణకు సుమారు 13 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని జేఈ తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని పారిశ్రామిక ప్రాంతంలో ప్రత్యేక పూజలు



ములగాడ : పారిశ్రామిక ప్రాంతం 49 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపురం ప్రధాన రహదారి మీద ఉన్న శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో మే 23 తేదీన విడుదల వుతున్న సార్వత్రిక ఫలితాల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని...

అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ విజయం సాధిం చాలని ఉద్దేశ్యంతో ప్రత్యేక పూజలు గావించి స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు సుమారు 100 కొబ్బరికాయలు స్వామివారి ఆశీస్సులు పార్టీకి ఎల్లవేళలా ఉండా లని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి ట్రేడ్ యూనియన్ నాయకులు బద్రీనాథ్ వార్డ్ అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు పుర్రి సురేష్ యాదవ్ వాసు వైఎస్ఆర్‌సీపీ నాయకులు శరగడం పత్నిరావు బల్ల లక్ష్మణరావు అంగ రాంప్రసాద్, డిపో సత్య నారాయణ, దాసరి రవి, ధర్మ అప్పారావు, బీశెట్టి గణేష్, బుష అప్పల రెడ్డి, కొల్లి నూక రెడ్డి మళ్ళ ధనలత సుందర రావు అధిక శాతంలో వైఎస్ ఆర్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఎలక్ట్రికల్ పనులు
(1) VSKP-ELECTG-19-20-WC-3/1, 15.05.2019
₹12.49.837/-, 25,000/-, ₹ 2,380/-
(2) VSKP-ELECTG-19-20-WC-3/2, 15.05.2019
RMUY & ROH షెడ్ కొరకు
₹19.47.988/-, 39,000/-, ₹ 2,380/-
(3) VSKP-ELECTG-19-20-WC-3/3, 15.05.2019
DYD/
₹5.70.812/-, 11,400/-, ₹ 2,380/-
12.06.2019 1330
12.06.2019 1530
http://www.ireps.gov.in
PR-91/K/19-20

# విజయభాను

## సంపాదకీయం

### ఎగ్జిట్ పోల్స్‌లో శాస్త్రీయత ఎంత?

ఎన్నికలు ముగిసీ ముగియగానే టీవీ చానెల్స్ వెలువరించిన ఎగ్జిట్ పోల్స్ సంచలనం సృష్టించాయి. మోదీ పట్ల వ్యతిరేకత ఉన్నప్పటికీ, ఆ వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ ఎంతమేర ఓట్లుగా మార్చుకోగలిగిందనే ఆసక్తి దేశవ్యాప్తంగా ఉన్నది. ఏడు విడుతల పోలింగ్‌తో సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియ సాగడంతో పాటు ఫలితాల వెల్లడికి మరో రెండు రోజులు వేచి ఉండాల్సి రావడంతో ఎగ్జిట్‌పోల్స్‌ను ప్రజలు పట్టించుకోకతప్పలేదు. కానీ ఈ ఎగ్జిట్ పోల్స్‌లో శాస్త్రీయత ఎంత అనే ప్రశ్న ప్రతిసారి తలెత్తుతూనే ఉన్నది. సాధారణ రాజకీయ పరిశీలకుడికి ఉండే అంచనా ప్రకారం లెక్కలుగట్టి వెల్లడిస్తున్నారా లేక శాస్త్రీయతతో సర్వేలు సాగుతున్నాయా అనే అనుమానం ప్రతిసారి బలపడుతూనే ఉన్నది. శాస్త్రీయంగా సమాచార సేకరణ జరిపి కచ్చితమైన అంచనాలకు రావడం లేదనేది మాత్ర స్పష్టం. గత రెండు దశాబ్దాలలో ఇందుకు ఎన్నో ఉదాహరణలున్నాయి. 2014 ఎన్నికలనే తీసుకుంటే, బీజేపీ సొంతంగా మెజారిటీ సాధిస్తుందని కానీ, కాంగ్రెస్ 44 స్థానాలకు దిగజారుతుందని ఏ చానెల్ అంచనా వేయలేకపోయింది. 2004లో బీజేపీ కూటమి గెలుస్తుందని చెప్పాయి. 2009లో యూపీఏ మెజారిటీని అంచనా వేయలేకపోయాయి. 2014 నుంచి రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి వెల్లడించిన అంచనాలలో 85 శాతం తప్పయ్యాయని ఒక విశ్లేషకుడు వెల్లడించాడు. ఒక్కోసారి టీవీ చానెల్స్ అంచనాలు వాస్తవాలకు దగ్గరగా ఉండవచ్చు. అయినంతమాత్రాన వాటిని శాస్త్రీయమైనవిగా నమ్మలేని పరిస్థితి ఉన్నది. విశాలమైన, వైవిధ్యభరితమైన దేశంలో ఎగ్జిట్‌పోల్స్ జరుపడం సాహసమే. అయినప్పటికీ, ఆ దిశగా శాస్త్రీయంగా నిజాయితీగా ప్రయత్నం సాగుతున్నదా అనే అనుమానాలున్నాయి. టీవీ చానెల్స్ ఎక్కువగా వినోద కార్యక్రమాలను అందించి రేటింగ్ పెంచుకోవడానికి అలవాటు పడ్డా యి. ఏ సంఘటన అయినా సరే వినోదపు కోణంలో చూడటానికి అలవాటు పడ్డాయి. చివరికి ఎగ్జిట్‌పోల్స్‌ను కూడా తమ సహజ ధోరణిలో ఒక వినోద కార్యక్రమం కిందికి దిగజార్చడమే విషాదం. ప్రజలు కూడా వీటికి వినోదానికి మించిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఉదాహరణకు ఏపీకి చెందిన ఒక వ్యాపారి ఎన్నికలు ముగియగానే తాను సర్వే జరిపానంటూ వివరాలు వెల్లడిస్తుంటాడు. ఆయన సర్వేను ప్రజలు, మీడియా నమ్ముతారా అనేది అనుమానమే. ఎగ్జిట్‌పోల్స్ అంటే ప్రతి నియోజకవర్గంలో సర్వే జరిపి వెలికితీసిన ఫలితాలు అనే అభిప్రాయా న్ని మీడియా ప్రజలకు కలిగించింది. మొత్తం 543 నియోజకవర్గాల్లో భిన్నవర్గాలకు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే శాంపిల్స్ ఎంపిక చేసి వివరాలు సేకరించడం అంత సుల భం కాదు. ఏ మీడియా సంస్థ కూడా ఇంత విస్తృత ప్రయత్నం చేయడం లేదు. శాంపిల్‌గా ఏ ప్రాంతాలను ఎంపిక చేసుకున్నారు, ఏయే వర్గాల నుంచి సేకరించారనేది మీడియా సంస్థ లు వెల్లడించడం లేదు. తాము సేకరించిన డేటా ద్వారా ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు వచ్చాయనేది అంచనాకు వస్తారు. ఒక పార్టీకి 18 శాతం ఓట్ల శాతం ఉంటే ఇన్ని సీట్లు వచ్చా యి కనుక ఈసారి 22 శాతానికి ఎన్ని సీట్లు పెరుగుతాయనేది లెక్కగట్టే పద్ధతి కూడా ఉన్న ది. కానీ ఓట్ల శాతానికి సీట్ల శాతానికి తేడా ఉంటుందనేది ఎన్నికల సరళిపై ప్రాథమిక పరిజ్ఞానం ఉన్నవారికైనా అర్థమవుతుంది. అంత టా విస్తరించిన పార్టీ కన్నా కొన్నిరాష్ట్రాలలో బలంగా ఉన్న పార్టీకి ఎక్కువ సీట్లు రావచ్చు. ఇదే సూత్రం నియోజకవర్గాలకూ వర్తిస్తుంది. సాధారణంగా మీడియాలో ఉన్నవారికి ఓటింగ్ సరళిపై అంచనా ఉంటుంది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నదనీ, సొంతంగా మెజారిటీ సాధించలేదని తెలిసిందే. హిందీ రాష్ట్రాలలో బీజేపీ బలంపై అంచనా ఉంటుంది. ఎన్నికలు ముగిసేనాటికి ఏ పార్టీ ఎంత అనేది అందాజా ఒక అంచనాకు వస్తారు. ఒక విశ్లేషకుడు చెప్పిన ప్రకారం- మీడియాలో ఉన్నవారు కొందరు తాము తెప్పించుకున్న డేటాను తామే పూర్తిగా నమ్మరు. అవి ఒక్కోసారి మన విచక్షణ చెబుతున్న దానికి పూర్తి భిన్నంగా ఉంటాయి. ఎందుకొచ్చిన గొడవ అని వాటిని సవరించుకోవడం కూడా జరుగుతుందని అంటారు. ఎగ్జిట్‌పోల్స్ పట్ల మీడియాకున్న అవగాహన ఎటువంటిదనేది కూడా గమనార్హమైనది.

## ఘనంగా పరదేశమ్మ అమ్మవారి పండుగ



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 33 వార్డు తాటిచెట్లపాలెం పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 33 వార్డు అధ్యక్షులు దుప్పలపూడి శ్రీనివాస్,ఆళ్ల శివ గణేష్,ఆళ్ల శ్రీను,గంగా మహేష్,తిరుపతిరావు,రాయుడు శ్రీను,పద్మశేఖర్,బి.ఈశ్వరరెడ్డి,బి.శ్రీను,జి.ప్రసాద్,సుభాషిణి ,రాణి,యం.డి.గౌష్,యం.డి.ప్రసాద్,యం.సూర్యారావు,పద్మరాజు,ఖాదర్,తులసి,ఆలయ కమిటి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సంపద కేంద్రాలు పూర్తి చేసేదెప్పుడు?

### గ్రామాల్లో సేకరించిన చెత్త ఎక్కడ వేసెదెలా?



అరకులోయ : అరకులోయ మన్యం, అరకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి, తదితర మండల పంచాయతీల్లో ఉపాధిహామీ పథకం ద్వార మంజూరైన సంపద కేంద్రాలు నేటికి పూర్తిగా నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేశారని, ఆయా మండలాల పలువురి స్థానికులు మండి పడుతున్నారు. అసలే రోజు రోజుకు వర్షం పడుతుంది, ఎక్కడ చెత్త అక్కడే, ఎక్కడి మురుగు నీరు అక్కడే దీనివలన గ్రామాల్లో దోమలు, ఈగాలు, కీటకాలు పెరిగి పోతున్నాయి. ఇలాంటప్పుడు సంపద కేంద్రాలు లేక పోతే ఎలా? గ్రామాల్లో పశువుల పేడలు ఎక్కడ పడితే అక్కడ కనబడుతుంది, సంపద కేంద్రం ఉంటే కదా రైతులు, పశువుల పేడ తీసుకెళ్ళి (ఎరువు)గత్తం తయారు చేసుకొని తమ పంట పొలాలకు ఎరువుగా ఉపయోగిస్తారు, ఒక విధంగా చూస్తే పలువురు పంచాయతీ వాసులు అంటున్నారు, ఆయా మండలాల పంచాయతీ గ్రామాల్లో సంపద కేంద్రాలుగా పూర్తిగా లేదు, ఉపాధిహామీ అధికారులే గుత్తేదారులై సంపద కేంద్రాలు కొన్ని మండల, పంచాయతీల, గ్రామాల్లో కొన్ని నిర్మాణాలు చేపట్టారు, కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి, కొన్ని గ్రామాల్లో అయితె సంపద కేంద్రాలే లేదు, నిర్మాణం చేపట్టినట్లు,నిర్మాణం ఏమీ లేక పోయిన ఉపాధిహామి జిల్లా పై అధికారులకు, దొంగ (లెక్కలు) రికార్డులు చూపించి కొన్ని లక్షల్లో బిల్లులు మార్చుకొని తినేశారని పలువురు పంచాయతీల గ్రామ వాసులంటున్నారు.ఈ సంపద కేంద్రల నిర్మాణలపై పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన అధికారులతో ఈ ఉపాధిహామి అధికారే(గుత్తేదారుడు) ఎంతో కొంతో ముడుపులు ఇచ్చి పర్యవేక్షణకి వచ్చిన అధికారితో కుమ్మక్కై మభ్య పెట్టి పంపించేస్తున్నారని పలువురు పంచాయతీల గ్రామ వాసులు అంటున్నారు.ఇటువంటి లంచ గొండి మండల స్థాయి ఉపాధిహామి అధికారులకు గతంలో ఇలాంటి విషయమై స్థాన చలనం చేసి ఉన్నప్పటికి మళ్ళి పై అధికారులకు ముడుపులిచ్చి తిరిగి తమ పాత స్థానానికి రావడం చాల ఆశ్చర్యకరంగా ఉందంటున్నారు.

నేటికైన ఉపాధిహామి జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి ఎక్కడెక్కడ సంపద కేంద్రాలు ఉన్నాయి, ఎక్కడెక్కడ పూర్తిగా లేదు, ఏ పంచాయతీల్లో పూర్తిగ లేదో పరిశీలించి దొంగ బిల్లులు మార్చుకొని తిన్న మండల ఉపాధిహామి అధికారులు (గుత్తేదారులపై) తగిన చర్యలు తీసుకొని, విధుల నుండీ పూర్తిగా తొల గించాలని ఆయా మండలాల, పంచాయతీల గ్రామ వాసులు అంటున్నారు. లేదంటే తమరే స్వయంగా జిల్లా కలెక్టర్ కి పిర్యాదులు చేస్తామంటున్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు



. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

నర్సీపట్నం : నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీసాల సుబ్బన్న మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్ యువతరంపై ఆధారపడి ఉందన్నారు. 21 సంవత్సరాల ఓటింగ్ వయో పరిమితిని 18 సంవత్సరాలు గురించి యువతకు ప్రాధాన్యత ఇచ్చారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి దేశంలో మహిళలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించారని, దేశ సమగ్రత కోసం తుది శ్వాస వరకు పోరాడారన్నారు. మతతవ్వం, ప్రాంతీయతత్వం, ఉగ్రవాదం, తీవ్రవాదం మీద పోరాటం చేశారని, ఎల్‌జిటిఇ తీవ్రవాదానికి బలయ్యారని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాలశివ, బంతు రమణ, చింతల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### ఓం నమో సింహగిరీశాయ

ఓం నమో సింహగిరీశాయ!
నమో ప్రహ్లాద వరదాయ!
నమో చందన దయానిధీ!
శ్రీ వరాహలక్ష్మి, నృసింహా!
సింహాద్రి! మీ దివ్య శ్రీ మంగళ,
శ్రీ ధృవ రూపాన్ని సందర్శించుటమంటే...
మేము అక్షయ సిరులతో... నిత్యం
పరంపరగా... తుల తూగటం
అప్పన్నా! నాడు మీరు 'అర్జునునకు'
ఉపదేశించిన శ్రీ భగవద్గీత చరమశ్లోక,
శరణాగత దివ్య వైభవం మీరు నిత్యం
మీ తొలి పావంచా వద్ద భక్తికోటికి 'ఉపదేశం'
గోవిందా! మీరు శ్రీ చందనోత్సవం నుంచి
మళ్ళీ శ్రీ చందనోత్సవం వరకూ నిత్యమూ 'పరి'వర్తనం'తో
ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదన్న విషయాన్ని
మీకు తత్వోపదేశం నిత్యమూ నిరంతరం.

...కవితా రచన
మహ్మద్ అబ్దుల్ అజీజ్

## పంచాంగం

మాసం : వైశాఖ తిథి : చవితి రా.2.38; పూర్వాషాడ తె.5.25; ప.వ.2.14ల 3.54.

బుధవారం 22-05-2019

**మేషం** : ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించ వలసి వస్తుంది. ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపి స్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యో గులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిథునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభి స్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం** : మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి.

## మంచినీటి సమస్య తీర్చకుంటే 26న ఆందోళనకు సిద్ధం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు

రోలుగుంట : రోలుగుంట మండలం కేంద్రంలో గత రెండు నెలల నుండి మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్య తీర్చకుంటే 26వ తేదీన ఆందోళన చేస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు, మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి ఆరోపించారు. మంగళవారం రోల టుగుంటలో జరిగిన మండల సమావేశంలో వారు మాట్లాడారు. రోలుగుంట పరిసర గ్రామాలన్ని ఫ్లోరైడ్ గ్రామాలుగా గుర్తించారన్నారు. కోట్ల రూపాయలతో పథకాన్ని ప్రారంభించిన సక్రమంగా నిర్వహించకపోవడంతో మైనింగ్ మాఫియా వల్ల గాలి, నీరు, భూగర్భ జలాలు కలుషితం కావడంతో నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నల్లరాయి క్వారీలు, ఇసుక మైనింగ్ మాఫియా వల్ల ఫ్లోరైడ్ గ్రామాల్లో మంచినీరు కలుషితం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మైనింగ్ ప్రాంతంలో కలుషిత నీరు, ఫ్లోరైడ్ నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రోలుగుంట మండల కేంద్రంలో ప్రజలు ఫ్లోరైడ్ నీటిని వాడుతున్నారన్నారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని లేనియెడల ఈ నెల 26వ తేదీన ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు ఎ.రాజు పాల్గొన్నారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు



**వేంకటాద్రి సమం స్థానం**
**బ్రహ్మాండే నాస్తి కించన వేంకటేశ**
**సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ వైకుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు.

## సంకీర్తన

వేంకటపతికి నిత్యో త్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణదేవ రాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థల పురా ణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరు పతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శిం చుకోవాలి. తిరుమల గిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి.



**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రితమవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది.




# ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనం రూ 211 ఇవ్వాలి

## సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింహారావు




అనంతగిరి : ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనం రూ 211 ఇవ్వాలి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింహారావు మంగళవారం కాశీపట్నం పంచాయతీ సీతంపేట గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. రోజుకి వేతనం ఎంత ఇస్తున్నారని 15 రోజుల లోపు పేమెంట్ ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు కూలీలు మాట్లాడుతూ 5వ వారం పనిచేసిన ఇప్పటివరకు కూలి డబ్బులు ఇవ్వడం లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి వెంటనే కూలి డబ్బులు చెల్లించాలని పని ప్రదేశాల్లో టేంటు ఏర్పాటు చేయాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు యుపిఎ1 హయాంలో వామపక్షాలు పోరాటం వల్ల ఉపాధి హామీ పథకం వచ్చిందని మోడీ ప్రభుత్వం సరిగా చట్టం అమలు చెయ్యడం లేదని ఆయన విమర్శించారు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు మోస్య సింగులు క్రీష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరంలో మ్యాజిక్ షో



సింహాచలం : 72వ వార్డు పరిధి అడివివరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిభిరంలో భాగంగా విద్యార్థులకు ప్రముఖ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన ఇంద్రజాలికుడు బి. రవి గారిచే ఇంద్రజాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు పాఠకులకు మ్యాజిషన్ వివిధ ప్రదర్శనలు చేసి చూపించి విద్యార్థులను అబ్బురపరిచారు ఈ సంధర్భంగా విద్యార్థులకు కొన్ని కిటుకులు చేసి చూపించి వారికి వివరించారు. విద్యార్థిని విద్యార్థులతో రవి మాట్లాడుతూ ఇంద్రజాలం అంటే మాయలు మంత్రాలు కావని లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా చూపించే విద్య అని ఇది సాధనతో ప్రతివొక్కరు చేయవచ్చని దీనిపై అవగాహనా కలిగి ఉండటం వలన మాయలు మంత్రాలు చేసే వారి వలలో పడకుండా ఉండటానికి ఎంతో ఉపయుక్తం అవుతందని అన్నారు ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి పీవీఎన్ రాజు ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా జరిగింది.

# విజినిగిరిపాలెంలో వడదెబ్బకు వృద్ధుడు మృతి



సింహాచలం : 72వ వార్డ్ పరిధి సింహాచలం విజినిగిరి పాలెం గ్రామంలో సోమవారం మధ్యహాన్నం 12గంటల ప్రాంతంలో పశువులను మేతకు తీసుకుని విజినిగిరి పాలెం క్రికెట్ గ్రౌండ్ వద్దకు వెళ్లి పశువులకు అరటి చెట్లును మేతకు కొట్టుచుండగా సుమారు మధ్యహాన్నం 1.30 సమయంలో వడదెబ్బకు గురై విజినిగిరి పాలెంనకు చెందిన కీసాల. రామునాయుడు (75) అక్కడికక్కడే మృతి చెందాడు.రాత్రి 8గంటలకు పశువులు ఇంటికి రాగానే ఇంటి యజమాని రాకపోవడంతో క్రికెట్ గ్రౌండ్ పరసర ప్రాంతంలో వెతకగా ఆయన మృతదేహం కనిపించింది.ఆయన భార్య అచ్చియ్యమ్మ సింహాచలంలో ఇంటికి తిరిగి పాలు అమ్ముంది ఆయనకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె పెద్ద కుమారుడు నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా 'తాటితూరు'

## బాలికలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ





విశాఖపట్నం : తాటితూరులోని ప్రాథమిక పాఠశాలలో తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిణులకు మూడు కుట్టు మిషన్లును పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎన్.మెహ్రాకు రోటరీ క్లబ్ పోర్టుసిటీ గవర్నరు జి.విశ్వనాధ్ గారు అందజేశారు. ఈ కుట్టు మిషన్ల ద్వారా పాఠశాలలో చదివే పిల్లలకు కుట్టు, అల్లి కలు నేర్పించేవారు స్వయంగా ఉపాధి పొందేలాగ తర్ఫీదు ఇవ్వాలన్నారు.

**ప్లాస్టిక్ రహిత గ్రామం** : రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ అధ్యక్షులు మరియు కార్యదర్శి వై.శ్రీనివాసరావు, నగేష్‌కుమార్ మాట్లాడుతూ తాటితూరును దత్తత తీసుకుం టున్నట్లు ప్రకటించి మొదటిగా ప్లాస్టిక్ రహిత గ్రామంగా తయారు చేస్తామని, అందులో బాగంగా 1000 క్లాత్ బ్యాగులు (సంచులను) గ్రామ పెద్దలు పి.శ్యాం, బి.గోపాలరావు మాష్టారుకు అందజేసి, ప్రతి ఇంటికి ఈ సంచులను అందజేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించ వలసినదిగా ఊరి పెద్దలను, ఉపాధ్యా యులను తల్లి దండ్రులను, విద్యార్థులను కోరారు. ఈ రోజు నుండి ప్లాస్టిక్ సంచులు వాడకుండా ఈ గుడ్డ సంచులు వాడే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

**నగదు బహుమతి** : 2018-19, 10వ తరగతి ఫలితాలలో 10/10 పాయింట్లు సాధించిన (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) తాటితూరు విద్యార్థికి రోటరీ అసిస్టెంట్ గవర్నర్ బి.శేషుబాబు రూ. 2000/- నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ-3020 జిల్లా కార్యదర్శి పి.ఎల్.కె. మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు టి.ఎస్.వి.ప్రసాదరావు, సత్య నారాయణ, కిషోర్, ప్రభావతి, విజయ కుమారి, సర స్వతి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఊరి పెద్దలు బి.శ్రీని వాసరావు, రవి, గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు జీవించిన మహోన్నతుడు స్వర్గీయ జయంతి రామలక్ష్మణమూర్తి

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ



విశాఖపట్నం : తానునమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు జీవించిన మహోన్నతుడు స్వర్గీయ జయంతి రామలక్ష్మణమూర్తి అని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ కొనియాడారు. జయంతి రామలక్ష్మణమూర్తి 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘ భవన్‌లో జిల్లా గ్రంధాలయసంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రలో గ్రంధాలయ ఉద్యమ వ్యాప్తికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన కృషి ఫలితంగా నేడు గ్రామ గ్రామానికి గ్రంధాలయాలు ఏర్పడుతున్నాయని గ్రంధాలయాల అభివృద్దికి తనవంతు కృషి చేస్తానన్నారు. విజ్ఞాన వంతమైన సమాజ నిర్మాణం నకు దోహదపడే గ్రంధాలయ వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని రఘువర్మ కోరారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులలో గ్రంధాలయాలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. జయంతిని ప్రతి ఒక్కరూ ఆదర్శవంతంగా తీసుకొని గ్రంధాలయాల స్థాపనకు పూనుకోవాలని రఘు వర్మ కోరారు. సభాధ్యక్షులు జిల్లా గ్రంధాలయ సంస్థమాజీ చైర్మన్ రొంగలి పోతన్న మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమవ్యాప్తికి జయంతి రామలక్ష్మణమూర్తి తన జీవితాన్ని త్యాగం చేశారని, నిబద్ధత, నిరాడంబరతలు ఆయనలోని గొప్పగుణాలన్నారు. తాను గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా ఉన్నన్నాళ్ళ జయంతిపేరిట ప్రతీఏటా ఉత్తమ గ్రంధాలయ ఉద్యోగులకు అవార్డులు ఇచ్చి సత్క రించారన్నారు. జయంతిపేరిట నూతన సేవాసంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గ్రంధాలయాల ఏర్పాటు, అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు విద్యార్దులకు నైతిక విలువలు, మానవ సంబందాలు వంటి అంశాలు మేధావులయిన వారితో బోధించే కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు పోతన్న తెలిపారు. జిల్లాలో గల ముఖ్యలందరినీ సంప్రదించి పక్షంరోజుల్లో ఈ నూతనసంస్థకు కార్యవర్గం ఏర్పాటుచేస్తామన్నారు. పౌర సంక్షేమసంఘం అధ్య క్షులు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ జయంతి వంటినేతలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతీఒక్కరూ గ్రంధాలయ సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. పట్టణ సాహితీ ప్రముఖులు బచ్చిబాబు, నాల్గెస్సులరాజు,జమ్ము బంగారు నాయుడు నాయుడు, మజ్జి కాంతారావు, బాలకృష్ణ, పిన్నింటి కళావతి, శ్రీమతి చీకటి చంద్రిక, మేక కాశీవిశ్వనాథం, కె.ఆర్.డి.ప్రసాద్, వి.కృష్ణంరాజు,పెడ్డింటి అప్పారావు, త్రినాద్ ప్రసాద్‌లతో పాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు సదాశివరావు, శేషగిరి, జోగినాయుడు, దవళ సర్వేశ్వరావు, బొంతలకోటి శంకరరావు, పివిఎల్ సుబ్బారావు, ఎన్.కె.బాబు, రామానాయుడు, షన్ముఖరావు, రీసు సత్యనారాయణ, తిరుపతి రావు తదితరులు పాల్గొని ప్రసం గించారు. సభా కార్యక్రమానికి ముందు జయంతి రామ లక్ష్మణమూర్తితో పాటు, ఇటీవల దివం గతులైన మానాప్రెగడ శేషశాయిల మృతికి నివాళులర్పించారు. సభా నంతరం రఘు వర్మను ఘనంగా సన్మానించారు.

# మరలా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అవ్వాలని కోరుతూ పూజలు



కంచరపాలెం : భారతీయ జనతా పార్టీ ఉత్తర నియోజవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మరల ఎమ్మెల్యే కావాలని కోరుతూ మంగళవారం కుంచమాంబ ఆలయంలో పూజలు చేశారు. 40 వార్డు బిజెపి సీనియర్ నాయకుడు కాళ్ల ఆదిబాబు నేతృత్వంలో అమ్మవారికి విశేష పూజలు అర్చనలు అభిషేకములు చేసి సుమారుగా 200 పైగా కొబ్బరికాయలు అమ్మవారి ఆలయం ప్రాంగణంలో కొట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు ఆదిబాబు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గములో అవినీతి పాలనకు చరమగీతం పాడే ఏకైక నాయకుడు విష్ణుకుమార్ రాజు అని నియోజవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేసినఎమ్మెల్యే అని ఈ సందర్భంగా కొనియాడారు .మరలా ఆయన ఎమ్మెల్యే గా అఖండ విజయంతో భారీ మెజార్టీతో గెలుస్తారని ఈ సందర్భంగా అయినా ఆశాభావం వ్యక్తం చేశారు .నిగర్వి నిరారంబరుడు , సంఘ సేవకుడు సమాజ సేవే పరమావధిగా భావించే తత్వంతో ప్రజల ముందుకు వెళ్లి వారి కష్టాలను తెలుసుకుని వాళ్ల సమస్యలు విని వారి సమస్యలను తెలుసుకుని గత ఐదేళ్లలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా ప్రజలు మన్నలను చూరగొంటూ ప్రజలకు చేరువ అయ్యారని ఈ సందర్భంగా అయినా పేర్కొన్నారు.

ఈ దిశగా నియోజవర్గంలో మరలా ఎమ్మెల్యేగా ఆయనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రములో 40 వార్డ్ బీజేపీ ప్రదాన కార్యదర్శి బి గోపాల రావు ,పి శ్రీను, మహేశ్వర రావు, ఏ శ్రీను, కె శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మితే నిలబట్టే స్టార్ మాగండి బాబ్జి

## గండిపై అభిమానుల్లో భరోసా

## ఆయన రాకతో రాజకీయాలకు మళ్లీ మజా



పరవాడ: గండిబాబ్జి ఈపేరు వింటేనే రాజకీయాలో ప్రత్యుర్ధులకు ఓ టెర్రర్. రాజకీయ అశావహులకు ఓస్ఫూర్తి. నమ్మితే అభిమానులకు అండగా నిలవడంలోకూడా అయనకు ఆయనే సాటినేది ఓ నానుడి. అందుకేనేమోఅయన్ని నమ్మితేని లబట్టే స్టార్ మాగండిబాబ్జిగా పిలవడంలో అలవడిపోయారు. విలువలతో కూడిన రాజకీయాలకుచిరునామాగా నిలచిన బాబ్జి గురించిఎంత చెప్పినాతక్కువేంటే అశ్చర్యమక్కర్లేదు. ఇటీవల రాజకీయాల్లో యాక్టీవ్ అవడముతో ఓమజా అంటూ వచ్చిందనేది రాజకీయ ప్రేమికులమాట. 2004లో పరవాడశాసనసభ్యులుగా గెలిచిన ఈయననియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. గ్రామాల్లో రోడ్లు,అన్నిప్రాంతాల్లో తాగునీటిపథకాలు ఇలా ఒకటేమిటి అన్నివిభాగాల్లోతనముద్ర ఎక్కడిక్కడే కనిపిస్తునే ఉంటుంది.ఇవన్నీపక్కన పెడితే ప్రజాసంక్షేమమేపెద్దపీటగా నమ్మేఅయన తననునమ్మినకార్యకర్తలుకుభరోసాగా నిలవడములో ముందుంటారు. పరవాడను పెందుర్తి నియోజకవర్గంలో కలిపేశారు. మరల ఈయన 2009కాంగ్రెసు నుండి మరియు 2014సంవత్సరములో వైసిపినుండి పోటీచేసి ఓటమి పాలైన్నారు. కొన్ని కారణాలువల్లవైసిపిని వీడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్ధముపుచ్చుకున్నారు. 2019 ఎన్నికల్లో వైసిపిఅభ్యర్ధిగా అన్నంరెడ్డిఅదీప్ రాజ్, టిడిపినుండి బండారు సత్యనారాయణమూర్తి,జనసేన నుండి చింతల పూడి వెంకట్రామయ్య పోటీ చేశారు. బాబ్జి బండారుగెలుపుకోసము కష్టించి పనిచేసి పెందుర్తినియోజకవర్గంలోతనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. బండారు ఈఎన్నికల్లో అత్యధి మెజార్టితో గెలవడము తథ్యమనీ పెందుర్తి నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## సీపీఎం పార్టీ నాయకులు మామిడి కృష్ణ డిమాండ్



అనంతగిరి : మండలంలోని చిలకల గెడ్డ పంచాయతీ కొత్త వలస గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు మామిడి కృష్ణ డిమాండ్ చేశారు గ్రామంలో 30 కుటుంబాలు ఉన్నాయని త్రాగు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని గడ్డ కెళ్ళి బురద నీళ్లు తాగుతున్నామని బురద నీరు త్రాగడం వలన మలేరియా టైఫాయిడ్ రోగాలకు గురి అవుతున్నామని దీనిపై ప్రభుత్వం స్పందించి బోరు నిర్మించి మోటర్ కలెక్షన్ ద్వారా గ్రామంలో తాగునీటి సరఫరా చేయాలని ఆయన కోరారు.

# పెద్దాపురంలో వేడి సెగలు

పెద్దాపురం : జిల్లాలో అత్యంత వేడి ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన పెద్దాపురంలో ఒకవైపు 40 డిగ్రీల వేడి సెగలతో ప్రజలు తాపంతో తల్లడిల్లుతున్నారు. అయితే తెల్లవారితే సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్న నేపథ్యంలో పెద్దాపురం శాసన సభ్యుడుగా ఏ పార్టీ అభ్యర్ధి గెలుస్తాడు అన్న ఉత్కంఠం అందరిలోను ఆతృత పెరిగిపోవడంతో, వేసవి వేడి తీవ్రత కంటే, రాజకీయ ఫలితాలపై ఆసక్తి పెరిగి ప్రజలు ఎండను సైతం లెక్కచేయకుండా చర్యలతో కాలక్షేపం చేస్తున్నారు. 5 సంగరాలు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన తెలుగుదేశం అభ్యర్ధి చినరాజప్పను విజయం వరిస్తుందని, కొందరు మార్పు కోరుతూ పోటీలో ఉన్న వైయస్ఆర్‌సీపీ అభ్యర్ధి తోటవాణికి విజయం వరించవచ్చునని కొంతమంది రెండు ప్రధాన పార్టీల మధ్య జరిగిన తీవ్ర పోటీ ఫలితాల పై ప్రజలు తీవ్ర ఉత్కంఠం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపధ్యంలో పెద్దాపురం పట్టణంలో ఎండ తీవ్రత కన్నా ఏ పార్టీ గెలుపు సాధిస్తుందో నన్న ఆతృత ప్రజల ప్రతి ఒక్కరిలోను కనిపించడం గమనించదగిన విషయం. మరొక 24 గంగలలో అభ్యర్థుల భవిష్యత్ నిర్ణయం ఆసక్తి కలిగిస్తుంది.

# రిజర్వేషన్ ఓటర్ల గుర్తింపు సర్వే

పెద్దాపురం : పెద్దాపురం మున్సిపల్ పరిధిలోని 28వార్డులలో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ నేటినుండి ప్రారంభం కానున్నదని మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు. 10 రోజుల పాటు జరిగే ఈ ఓటర్ల ప్రక్రియలో ఆర్‌పిలు, సౌత్ లెవెల్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది మన్యూమలేటర్లుగా పాల్గొనెదరని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడునని తెలిపారు. పట్టణ పరిధిలో 28 వార్డులలో 39,493 మంది ఓటర్లు ఉన్నారని, వార్డుల వారీగా ప్రతి వార్డులోను బిసి, యస్‌యస్‌టి ఓట్ల గుర్తింపుతో పాటు ఆ వార్డులో గల మొత్తం మహిళ ఓటర్లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఉన్నతాధికారులకు నివేదిస్తామని, అనంతరం మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్ల వార్డుల గుర్తింపు, ఉన్నతాధికారులు సమక్షంలో నిర్ణయించబడునని ఆయన తెలిపారు.

# మానసిక గర్భిణీకి సీమంతం

నాతవరం : విజయవాడ సాయిత్రిశక్తి నిలయం కె.అచ్చిరెడ్డి ఆశీస్సులతో సామాజిక సేవా కార్యకర్త యాగం గౌతమ్ ఆధ్వర్యంలో నాతవరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద మంగళవారం గ్రామానికి చెందిన మానసిక గర్భిణికి గజ్జెల కుమారికి నాతవరం ఎస్సై వి.సత్య నారాయణ, ఎంపీడీవో యం.రోజారాణి చేతుల మీదుగా సీమంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఇటు వంటి కార్యక్రమం చేపట్టడం మంచి విషయమన్నారు. నాత వరంలో పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్న యాగం గౌతమ్‌ని అభినందించారు.

**IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.1025/2016**

**Between :**
**Manepalli Bhaskara Rao ...Petitioners**
**And :**
**Kolli Appala Swamy Reddy & 2 others ...Respondents**

**To** **SUMMONS**
**Defendants 2 & 3**

**1) K.V.R. Constructions rep by its partner Swarangi Rama Krishna S/o.Rama Chandra Rao, aged 45 years, resident of 24-108-3, VUDA Colony, Visakhapatnam. (Defendant No.2)**

**2) K.V.R. Constructions rep by its Partner Swarangi Vidya W/o. Rama Krishna, aged 38 years, resident of 24-108-3, VUDA Colony, Visakhapatnam. (Defendant No.3)**

Please take summons that the above named plaintiff has filed the above suit against all of you for recovery of money, and the matter stands posted to **06-06-2019** for you appearance, on that day you are personally or through Advocate attend before the Honourable Court at **10.30 am,** in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**Sayyed Abdul Razak,**
**Advocate,**
**D.No.32-26-40/3,**
**Opp.SGS Function Hall,**
**Beside Geet Sangeeth Theatre,**
**Dabagardens**
**Visakhapatnam.**
**Cell : 98852 40837**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**E.P.31/2018 in O.S.142/2009**

Between :
1.Ch. Pydamma
2.Ch. Shiva Rao ...D.Hrs
And
Mugada Laxmi and 3 others ...J.Drs

**NOTICE**

To,
**J.Dr No.2:**
**M. Dhana Lakshmi,** D/o. Chinna Rao,
Hindu, aged about 35 years,
R/at. D.No. 54-2-9, Isukathota, Visakhapatnam
**J.Dr No.3:**
**M. Latha,** D/o. Chinna Rao,
Hindu, aged about 32 years,
R/at. D.No. 54-2-9, Isukathota, Visakhapatnam

Please take notice the above E.P filed by the D.Hr Under Order XXI Rules 64 to 66 of C.P.C, and the Hon'ble Court was pleased to order notice to J.Drs No.2 & 3 Under Rule 64 of C.P.C through this publication. Hence, you are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed on **04-06-2019 at 10:30 A.M.** If you are fail to appear before the Hon'ble Court on that day, the matter will be heard in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
**S.S. CHALAM,** Advocate
D.No.38-19-115/6 104 Area,
Marripalem, Visakhapatnam Cell: 9440615945.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**M.O.P.434/2018**

Between :
Bingi Chendramma Reddy & 3 others ...Petitioners
And
1. Manish Kumar Ray (Driver of the Vehicle)
2. K. Hari Krishna (Owner of the Vehicle)
3. The National Insurance Co. Ltd. (Insurer of the Vehicle) ...Respondents

**NOTICE**

To,
**RESPONDENT No.1 :**
**Manish Kumar Ray,** S/o. Srilalan Ray,
Hindu, aged 23 Years, (Driver of the Vehicle)
R/at.Anjora (V), Durg, Chattishgarh.

The notice that the above M.O.P filed by the petitioner for claiming compensation. The same stood posted to on **04-06-2019** for your appearance on that day you should attend the court in person or through Advocate at **10:30 A.M** failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
**S.N.K. MAHANTHI,**
**O.VARALAKSHMI,**
Advocates
Flat No.2, City View Apartments,
Ramnagar, Visakhapatnam-2 Ph: 2525100

# సత్యదేవున్ని దర్శించిన హోం మంత్రి చినరాజప్ప



అన్నవరంః తూ.గో. జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# అన్నవరం ఉద్యోగుల సస్పెండ్

అన్నవరంః కోరిన కోర్కెలు తీర్చే కొండంత దేవునిగా పూజలందుకుంటున్న తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్టానంలో ఈ నేల 14వ తేది నుండి 19వ తేది వరకు జరిగిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు సందర్బంగా 19వ తేదిన నిర్వహించిన శ్రీ స్వామి వారి శ్రీ పుష్పయాగం మహోత్సవంలో సంబంధిత సిబ్బంది విధినిర్వహణలో నిర్లక్ష్యంగా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది విద్యుత్ షాక్ కు గురి కావటం మరియు తోపులాటలో ఒక్క భక్తుడికి గాయాలు కావడంతో ఈ సంఘటనకి బాధ్యులైన విద్యుత్ విభాగం అధికారులు అయిన ఏఈ ఎం.వి వెంకటేశ్వరరావును,డి.ఎం జల్లూరు.సత్యనారాయణను సస్పెండ్ చేయగా డిఇ వి. నూకరత్నం కు మెమో జారీచేసారు.అదేవిధంగా సకాలంలో వైద్య సిబ్బంది అందుబాటులో లేనందుకు దేవస్థానం వైద్యునికి మెమో జారీచేస్తూ దేవస్థానం ఈవో ఎం.వి సురేష్ బాబు ఆదేశాలు జారీ చేశారు.

# కనకదుర్గ ఆలయంలో మూల నక్షత్ర పూజలు



అన్నవరం ....... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మూల నక్షత్రం సందర్భంగా తొలిపావంచాల వద్ద వేంచేసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి శ్రీ సూక్త విధానంగా అమ్మవారికి షోడశోపచారాలతో పూజ చేసి అనంతరం ఆలయ అర్చకులు, పురోహితులు చల్లపల్లి. కామేశ్వరరావు, కూచిభట్ల.ప్రసాద్,చల్లపల్లి.ప్రసాద్ శర్మ,పెండ్యాల. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్రీసూక్త పారాయణ చేస్తూ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అమ్మవారికి మంగళ కరమైన హారతి సమర్పించి ప్రసాదాన్ని నివేదన చేసి మంత్రపుష్పాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



యు కొత్తపల్లి : మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామం చెరువు సెంటర్ లో దిగవంత మాజీ ప్రధానమంత్రి వర్ధంతి పురస్కరించుకొని రాజీవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ ఐ సీ సీ సభ్యులు ఓలేటి భాస్కర్ రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను మరువరాని పంచాయతీ వ్యవస్థను పటిష్టపరిచి గ్రామ స్వరాజ్యం కోసం అభివృద్ధి తీసుకువచ్చారని 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు అన్నారు ఈ కార్యక్రమంలో దున్న చిట్టిబాబు రావు వెంకట రంగనాయకులు తిప్పన ఎల్లారావు సుబ్బారావు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దుర్గమాంబ పండుగ



సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న దుర్గమ్మ అమ్మవారి ఘనంగా అత్యంత వైభవంగా జరిగింది. దుర్గమ్మ ఆలయంలో మంగళవారం తెల్లవారుజాము నంఅడి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు క్యూలో నిల్చుని భక్తి శ్రద్దలతో అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపి, మొక్కులు చెల్లించుకున్నారు. కొంత మంది భక్తులు డప్పు వాయిద్యాతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కోర్కెలు తీర్చే దుర్గమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని తమ ప్రగాఢ విశ్వాసాన్ని చూపనున్న అమ్మవారిని రాజకీయ నాయకులైన ఎమ్మెల్యే బండారు, ఆయన సతీమణి మాధవీలత దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆయన వెంట మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు బిసి సెల్ అధ్యక్షులు ఆయన సతీమణి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారి తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. మంచి నీరు, మజ్జిగ భక్తులకు పంపిణీచేసారు.సాయంత్రం మందుగుండు, బాణాసంచా భారీగా కాల్చారు. తప్పెడ గుళ్ళు, సాముగరిడీలు, కొలాటాలతో అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా జరిగింది. కిలోమీటర్ వరకు విద్యుత్ దీపాలంకరణ, గుడి చుట్టూ విద్యుత్ దీపాలంకరణ భక్తులకు ఆకర్షించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# మందుబాబులు అరుగురికి జైలుశిక్ష

పరవాడ:పరవాడపోలీసుస్టేషన్ పరిధి లంకెలపాలెంలో మద్యంసేవించి వాహనాలు నడిపుతూపట్టుబడిన అరుగురికి విశాఖన్యాయ స్దానము జైలు శిక్షతో పాటు అపరాధరుసము విదించిందని ట్రాఫిక్ సిఐ రాము,ఎస్ .ఐ.రామకృష్ణ మంగళవారము తెలిపారు. విజయనగరము జిల్లాకుచెందినలారీడ్రైవర్ తిరుమల వెంకటరమణమూర్తికి 2000రూపాయాలు అపరాదరుసుముమరియు రెండురోజులు జైలుశిక్ష, మంత్రిపాలెం జెఎన్ అర్ ఎమ్ కాలనీకి చెందినఅటోడ్రైవర్ రాజానఅప్పారావుకు 2000రూపాయాలు జరిమానఒక రోజులుజైలుశిక్ష, విజయవాడకు చెందినవ్యాన్ డ్రైవర్ కొల్లికోటేశ్వరావుకు 2000రూపాయాలు జరిమానఒకరోజుజైలు శిక్ష,సాలాపువానిపాలెం కుచెందినలారీడ్రైవర్ సాలాపుశ్రీనువాసుకు 2000రూపాయాలు జరిమానరెండురోజులు జైలుశిక్ష, శ్రీకాకుళముజిల్లావజ్రపుకోత్తూరుకి చెందినకోరి రాజులారీడ్రైవర్ కు2000 రూపాయాలు రెండురోజులు జైలుశిక్ష, హర్యానీస్టేట్ కుచెందిన రామకృష్ణన్ లారీ డ్రైవర్ కు 2000రూపాయాలు మరియు రెండురోజులు జైలుశిక్షవిదించిందనీ వెల్లడించారు.

# పెదముషిడివాడలో కబడ్డీకిట్టు అందజేత



పరవాడ : పరవాడమండలము పెదము షిడివాడ జనసేన పార్టీ తరపున 20 మందికి కబడ్డీ కిట్టు మంగళవారము అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎందుర్తి జనసేన పార్టీ అభ్యర్థి చింతలపూడి వెంకట్రామయ్య విచ్చేసిఅయన చేతులు మీదగాపి ఎం ఎస్ యూత్ కి కిట్టు అందజేసారు. అనంతరము పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమం లో జనసేనకార్యకర్తలు, నాయకులు తథితర్లుపోల్గొన్నారు.

# ముందుచూపుతో ముందడుగు వేసిన ధీశాలి

కాకినాడ: ప్రపంచ దేశాలతో సమానంగా అభివృద్ధి పథంలో భారతదేశం నిలబడే విధంగా ముందుచూపుతో ముందడుగు వేసిన ఘనత భారత ప్రధానిగా.. .. . దివంగత ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 28వ వర్ధంతి సందర్భంగా కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విలువలను, వాటి ప్రాధాన్యతను గుర్తించిన అపర మేధావి గా రాజీవ్ గాంధీని అభివర్ణించారు. అందువల్లనే విప్లవాత్మకమైన మార్పులను భారతదేశంలో తీసుకురాగలిగారన్నారు.

కంప్యూటరీకరణ, శాస్త్ర సాంకేతిక విధానాలపై నాడు వామపక్ష పార్టీలు వ్యతిరేకించినప్పటికీ..... భవిష్యత్ తరాల అభివృద్ధిని కాంక్షించిన రాజీవ్ గాంధీ .......శాస్త్ర సాంకేతికతను భారతదేశానికి అందించగలి గారన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజీవ్ గాంధీ అమర్రహే అంటూ నినాదాలు చేశారు.

భారత దేశానికి కాంగ్రెస్ పార్టీయే శరణ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే భారతదేశ అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నులు కుర్తి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి మల్లిపూడి రాంబాబు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల వెంకటరమణ, కాకినాడ అసెంబ్లీ అభ్యర్థి కోలా ప్రసాద వర్మ ,తుని అభ్యర్థి డాక్టర్ పాండురంగారావు, జీ భాస్కరరావు, కాంగ్రెస్ నగర మహిళా అధ్యక్షురాలు బత్తిన లలిత,కాంగ్రెస్ నాయకులు దాట్ల గాంధీ రాజు. కంభం రాజబాబు, ధనకోటి ,జనిపల్లి రాము, కాశి లక్ష్మణ స్వామి. .... పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిలకడతో కూడిన మొబిలిటీకు కట్టుబడి 4ఎస్‌టి

విశాఖపట్నంః మిచెలిన్ దాని మిచెలిన్ 4ఎస్‌టి టైర్ల భారతదేశంలో లభ్యంగా ఉన్నట్లు మంగళవారం ప్రకటించింది. నిలకడతో కూడిన మొబిలిటీకు కట్టుబడి ఉంటూనే తన ప్రసిద్ధ ప్రైమసీ శ్రేణికి చెందిన లేటెస్ట్ అప్‌డేట్ ఈ క్రొత్త టైర్ల భద్రతకు ఒక నిలువెత్తు ప్రమాణంగా నిలుస్తాయి.

మూడు సంవత్సరాల పాటు అభివృద్ధి ఫలితంగా, తడి రోడ్లమీద ఈ టైర్ అధిక స్థాయి ప్రదర్శన కనబరుస్తుంది. కొత్తవైనా సురక్షితమే, అరిగినవైనా సురక్షితమే అనే దాని ట్యాగ్ తో అనుగుణంగా మిచెలిన్ ప్రైమసీ 4ఎస్‌టి టైర్లు అత్యంత విపత్కర తేమ స్థితులలో పరీక్షించినప్పటికీ అవి క్రొత్తవిగా ఉన్నప్పటి నుండి అరిగిపోయే వరకు (ట్రీడ్ వైర్ ఇండికేటర్ లెవెల్ వరకు) సాటిలేని బ్రేకింగ్ ఫలితాలతో పాటు దీర్ఘకాలం నిలిచే ప్రదర్శనను కోరుకునే వినియోగదారుల అవసరాలకు తగ్గట్లుగా స్పందిస్తాయి. ఈ స్థాయి గ్రిప్ సాధించడానికి, చదరంగానూ, తక్కువ టేపర్ చేయబడిన గాడులను కలిగి ఉండే ఒక క్రొత్త డిజైన్‌తో వీటి ట్రీడ్ ప్యాట్రెన్ అనువుగా చేయబడింది. మిచెలిన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ కుమార్ మాట్లాడుతూ: మిచెలిన్ ప్రైమసీ 4ఎస్‌టి టైర్లను భారతదేశంలో ప్రవేశపెట్టడం మాకెంతో సంతోషం కలిగిస్తుంది. ఈ క్రొత్త శ్రేణి మోటోరిస్టులకు దాని ప్రదర్శన భద్రత మరియు దీర్ఘకాలపు మన్నికలతో ఏ మాత్రం రాజీ పడకుండా డ్రైవింగ్లో ఉండే సంతోషాన్ని అందిస్తుంది.

మిచెలిన్ పేటెంట్ పొందినఅనేక టెక్నాలజీల పొందికతో టైర్ జీవితకాలం ముగిసేవరకు అధిక స్థాయి ప్రదర్శనను అందించే విధంగా రూపొందించబడిన క్రొత్త రబ్బర్ సమ్మేళనం, ట్రీడ్ ప్యాట్రెన్ల ద్వారా అధిక ప్రదర్శన స్థాయిలను ఈ క్రొత్త శ్రేణి అందిస్తుంది అని అన్నారు.

# నూతన భవనంలో అమృత హస్పిటల్

కాకినాడ : అమృత ఎమర్జెన్సీ 24 గంటల ఆసుపత్రి ఆదివారం నూతన భవనంలోనికి మారింది.ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.కిరణ్ దంపతులు శాస్త్రయుక్తంగా లక్ష్మీ గణపతి చండీహోమం నిర్వహించారు.నాలుగు అంతస్థుల భవనంలో ప్రతీ అంతస్థును శాస్త్రయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.చిట్లా కిరణ్ మాట్లాడుతూ అమృత ఎమర్జెన్సీ ఆసుపత్రి ప్రారంభించిన మూడు సం॥ల కాలంలోనే మెరుగైన వైద్యసేవలతో ప్రజలమన్ననలు పొందగలిగామన్నారు.మరింత మెరుగైన ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామన్నారు.డా.మూర్తి మాట్లాడుతూ అమృత ఎమర్జెన్సీ ఆసుపత్రి 24 గం॥లు అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు.ఆధునాతన సాంకేతికతతో వైద్యనిపుణులు తమ సేవలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. ఆదిత్య, డా. చలం, డా. ప్రవీణ్,డా.శ్రీమన్నారాయణ,డా. అడ్డాల సత్యనారాయణ,డా. ఎంబిఆర్ శర్మ, డా.ఎం.రాఘవేంద్రరావు,డా.ఆర్‌వి.రమణారావు,బెజవాడ సత్యనారాయణ ,డా. శేషగిరిరావు పలువురు నేతలు ,వైద్యులు ,ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన వారికి మొక్కలు పంపిణీ చేసారు.

# రెండు రోజుల వర్క్‌షాపు నిర్వహణతో ఆశించిన లక్ష్యం నెరవేరింది

- ప్రజలకు, జివియంసి ఉద్యోగులు లాభం పొందేలా నిర్వహణ
- అధికారులు, సిబ్బందికి లీడర్‌షిప్ ప్లాట్‌ఫారం
- ఆన్‌లైన్‌ద్వారా మంచి అవకాశాలు - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం :- జివియంసి కాన్ఫరెన్స్ హాలులో ఎన్.యు.ఎల్.పి ఆధ్వర్యంలో రెండు రోజుల ఇంక్యుబేషన్ వర్క్‌షాపు ఆశించిన లక్ష్యం నెరవేరినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వర్క్‌షాపులో అధికారులు బృందాలుగా ఏర్పడి ఆయా శాఖలకు చెందిన బెస్ట్ ప్రాక్టీసెస్, ఎన్.యు.ఎల్.పి రూపొందించిన వీడియోలు, చిత్రాలు, సమాచారం అప్‌లోడింగ్, ప్రజల చెంతకు తీసుకువెళ్ళి నేరుగా ప్రదర్శన ఎంతో ఉపయోగకరంగా పేర్కొన్నారు. ట్యాక్స్ పేయర్స్, పారిశుధ్యం, జ్వరాలపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు జివియంసి ఉద్యోగులు లాభం పొందేలా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అధికారులు, సిబ్బందికి లీడర్‌షిప్ ప్లాట్‌ఫారం ఉపయోగకరమని అభిప్రాయ పడ్డారు. ఆన్‌లైన్ ద్వారా మంచి అవకాశాలు, నిరంతర ప్రక్రియగా విజ్ఞాన సముపార్జనకు దోహదపడుతుందని వెల్లడించారు. ఎన్.యు.ఎల్.పి సహకారంతో మరిన్ని విజయాలు సాధించాలని పేర్కొన్నారు. వర్క్‌షాపులో అదనపు కమిషనర్లు జివివియస్‌మూర్తి, టి.సకలారెడ్డి, పిడి యుసిడి డి.శ్రీనివాసన్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ అందరు యస్.ఇలు, ఇఇలు, పట్టణప్రణాళికా అధికారులు, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు. ఎన్.యు.ఎల్.పి ప్రతినిధులు ఆనంద్, మౌనిక, లతిక, గాజి, రాకేష్‌లు వీడియోలు చిత్రాల అప్‌లోడింగ్, క్రియేటివ్ స్కిల్స్ గురించి వివరించారు.

# పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం : వ 39 వార్డు మహత్ నగర్ లో మంగళవారం జరిగిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 39 వార్డు అధ్యక్షురాలు పి.సునీత, రేయ్యి వెంకటరమణ,పైడి ప్రతాప్, నంభాళ్ళ ఈశ్వరవు, కృష్ణారావు మాస్టర్, విశ్వనాథరాజు, శైలేష్, దమయంతి, వెంకట్, రత్న, రమేష్, మణికంత, ఆలయ కమిటి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణట్రస్టు మరియూ శ్రీపీఠం ఆద్వర్యంలో "నగర సంకీర్తన"

అమలాపురం : అమలాపురం రూరల్‌మండలం పేరూరు గ్రామంలో హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు,కాకినాడ శ్రీపీఠం సారధ్యంలో సంధ్యా గురుకులం లద్వారా నగరసంకీర్తన జరిగింది.పేరూరు గ్రామంలోని ఇందిరానగర్ రామలయం నుండి గ్రామపం చాయితి, కుమ్మరవీధి, గురుకులపాఠాశాల, రాజరాజేశ్వరి గుడి మీదుగా అంబెత్కర్ నగర్ రామాలయం వరకూ జరిగింది.నగరసంకీర్తనలో పేరూరు గ్రామస్తులు పలుచోట్ల శీతలపానీ యాలు, ప్రసాధం వితరణ జరిగింది.

ఈకార్యక్రమంలో సంధ్యాగురుకుల విద్యార్ధులు, శిక్షకులు,గ్రామస్తులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన సంగీత విద్వాసులు మట్టపర్తి చంద్ర శేఖర్ ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంధ్యాగురుకులాలద్వారా నిర్వహిస్తున్న హిందూ ధర్మప్రచారం అబినందనీయమని,ఇటువంటి కార్యక్రమాలు లోక కళ్యాణం కోసం గ్రామ గ్రామానా జరపాలని కోరారు.ఈకార్యక్రమంలో కుడుపూడి వేణుగోపాలకృష్ణ, భాస్కరరావు, కేశవరావు,లక్ష్మీనారాయణ,బి.జగదీష్, భజనబృందం వంకాయల సత్యనారాయణ మూర్తి, వంకాయల వెంకటేశ్వరావు, మట్టపర్తి వెంకటేశ్వరావు తదితరలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ట్రాఫిక్ సి.ఐ. కిరణ్



అనకాపల్లి .... రాజీవ్ గాందీ 28 వ వర్దంతి సందర్భంగా బాపూజీ యువజన సంఘం వారి ఆద్వర్యంలో నెహ్రుచౌక్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈసం దర్బంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దేశ నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుం డాలని పిలుపునిచ్చారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలవారికి దేశాభివృద్దికి పాటు పడాలని కిరణ్‌కుమార్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి ఐఆర్ గంగాధర్, సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు డీవీ కృష్ణారావు, మాజీ ఎంపీపీ మంత్రి సన్యాశిరావు, ఇల్లాకనకారావు, డి. వెంకటేష్, కింతాడ సోమేష్, టి. సంతోష్, ఆర్. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉరిమిన ఉత్సాహం

- భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు..
- సూచీలను పరుగులు పెట్టించిన ఎగ్జిట్ పోల్స్
- ఒక్కరోజే 1,422 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్
- ఆరేండ్లలో గరిష్ఠ స్థాయి వ ృద్ధి
- 421 పాయింట్లు పుంజుకుని ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ
- పదేండ్లలో ఇదే అత్యుత్తమ పెరుగుదల

ముంబై: ఎగ్జిట్ పోల్స్ అంచనాలు సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లను పరుగులు పెట్టించాయి. ఈ నెల 23న వెల్లడయ్యే లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో మళ్లీ అధికారం బీజేపీ నేత ృత్వంలోని ఎన్డీయే కూటమిదేననడంతో మదుపరుల్లో ఉత్సా హం ఉరకలెత్తింది. నరేంద్ర మోదీ సర్కారుకు స్పష్టమైన మెజార్టీ ఖాయం అని దాదాపు అన్ని సంస్థల ఎగ్జిట్ పోల్స్‌లో రావడంతో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ భారీ లాభాల్లో ముగిశాయి. ఎన్డీయేకు 300లకుపైగా సీట్లు వస్తాయని ప్రకటించాయి. దీంతో ఈ ఒక్కరోజే సెన్సెక్స్ 1,421.90 పాయింట్లు లేదా 3.75 శాతం, నిఫ్టీ 421.10 పాయింట్లు లేదా 3.69 శాతం ఎగబాకాయి. వరుసగా 39,352.67 వద్ద, 11,828.25 వద్ద నిలిచాయి. నిఫ్టీకిదే ఆల్‌టైమ్ ముగింపు స్థాయి అవగా, ఒకానొక దశలో సెన్సెక్స్ 39,412.56 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. 2009 జనవరి 25న నిఫ్టీ 11,856 పాయింట్ల ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయికి వెళ్లినా.. ముగింపు సమయందాకా దీన్ని నిలబెట్టుకోలేకపోయింది. ఇక సెన్సెక్స్ ఆరేండ్లలో ఈ స్థాయిలో ఒకేరోజు పెరిగిన దాఖలాలు లేకపోగా, నిఫ్టీకి పదేండ్లలో ఇదే అత్యుత్తమ పెరుగుదల కావడం విశేషం. ఎక్కువగా ఆర్థిక రంగ షేర్లలోనే ర్యాలీ కనిపించడం గమనించదగ్గ విషయం. ఇక ఐటీ, ఎయిర్‌లైన్స్ సూచీల్లో మిశ్రమ స్పందన కనిపించింది. ఇక అంతర్జాతీయంగా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిస్తే.. ఐరోపా సూచీలు నష్టాల్లో కదలాడాయి.

**ఆరంభం నుంచీ బుల్ రన్**

ఆదివారం చివరి విడుత ఎన్నికలు ముగియగానే విడుదలైన ఎగ్జిట్ పోల్స్.. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడుతుందని అంచనా వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉదయం ఆరంభం నుంచే బుల్ రన్ మొదలైంది. సూచీలు భారీ లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. సెన్సెక్స్ 962 పాయింట్లకుపైగా, నిఫ్టీ 203 పాయింట్లు ఎగిశాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 1,341 పాయింట్లు, నిఫ్టీ 394 పాయింట్లకు చేరుకున్నాయి. మదుపరులు కొనుగోళ్లకు పోటెత్తడంతో ఈ లాభాలు



మరింత పెరుగుతూపోయాయి. మొత్తంగా సోమవారం సెషన్‌లో సూచీలు ఏ క్షణాన కూడా తగ్గినట్లు కనిపించకపోవడం గమనార్హం.

**52 వారాల గరిష్ఠానికి..**

స్టాక్ మార్కెట్ల బుల్ రన్ నేపథ్యంలో పలు సంస్థల షేర్ల విలువ 52 వారాల గరిష్ఠ స్థాయిలను తాకింది. బీఎస్‌ఈలో 66 స్టాక్స్ ఈ ఘనతను అందుకోగా, మరోవైపు 151 ఇతర షేర్లు ఏడాది కనిష్ఠాన్ని తాకడం ఆసక్తిదాయకం. బజాజ్ ఫైనాన్స్, డీసీబీ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌ఆర్‌ఎఫ్, టైటాన్, కొటక్ మహీంద్రా బ్యాంక్, పీవీఆర్ తదితర షేర్లు 52 వారాల గరిష్ఠానికి ఎగిశాయి. అలాగే ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్‌బీఐ, టాటా మోటార్స్, యెస్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ, మారుతి, ఓఎన్‌జీసీ షేర్ల విలువ 8.64 శాతం పుంజుకున్నది. బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్ మినహా సెన్సెక్స్‌లోని అన్ని షేర్లు లాభాలను పొందాయి. మొత్తం 1,998 షేర్లు లాభాల్లో ముగియగా, మరో 631 షేర్లు నష్టాలకు లోనయ్యాయి. 184 షేర్ల విలువ యథాతథంగా ఉన్నది. బీఎస్‌ఈ మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్ 3.57 శాతం వరకు పెరిగాయి.

**రూపాయికీ జోష్..**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కూడా సోమవారం ఎగబాకింది. 49 పైసలు లేదా 0.70 శాతం పెరిగి 69.74 వద్ద స్థిరపడింది. గడిచిన రెండు నెలల్లో ఈ స్థాయిలో పెరుగడం ఇదే ప్రథమం. మార్చి 18 తర్వాత రూపాయికిదే అత్యుత్తమ వ ృద్ధి. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను మదుపరులు స్వాగతించారని ఫారెక్స్ ట్రేడర్లు మార్కెట్ సరళిని విశ్లేషించారు. స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కదలాడటం, ఫారెక్స్ రాక పెరుగడం కూడా కలిసొచ్చిందని చెబుతున్నారు.

**రూ.5.33 లక్షల కోట్లు పెరిగిన మదుపరుల సంపద**

స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను అందుకున్న నేపథ్యంలో మదుపరుల సంపద ఒక్కరోజే రూ.5.33 లక్షల కోట్లకుపైగా ఎగిసింది. మదుపరులు పెద్ద ఎత్తున పెట్టుబడులకు ముందుకు రావడంతో బీఎస్‌ఈలోని సంస్థల మార్కెట్ విలువ రూ. 5,33,463.04 కోట్లు ఎగబాకింది. శుక్రవారం రూ.1,46,58, 709.68 కోట్లుగా ఉన్న మదుపరుల సంపద.. సోమవారం రూ. 1,51, 86, 312.05 కోట్లకు చేరింది. ఇక వరుస నష్టాల నుంచి కోలుకుని సూచీలు లాభాల బాట పట్టిన నేపథ్యంలో గత మూడు సెషన్లలో బీఎస్‌ఈ నమోదిత సంస్థల విలువ రూ.7.48 లక్షల కోట్లు పెరుగడం గమనార్హం. మళ్లీ కేంద్రంలో బీజేపీనే అధికారంలోకి వస్తే.. సంస్కరణలకు ఊతమిచ్చినట్లవుతుందని భావించే మదుపరులు తమ మద్దతును ఇలా భారీ లాభాల రూపంలో చూపించారని మార్కెట్ నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**అసలు ఫలితాలు రానివ్వండి :పరిశ్రమ వర్గాలు**

ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై స్టాక్ మార్కెట్లు స్పందించినా.. భారతీయ వ్యాపార, పారిశ్రామిక రంగం మాత్రం మౌనాన్నే పాటిస్తున్నది. అసలు ఫలితాలను రానివ్వండంటూ వేచిచూసే ధోరణిలో మాట్లాడుతుండటం గమనార్హం. దేశీయ ప్రధాన వ్యాపార సంఘాలైన ఫిక్కీ, సీఐఐ, అసోచామ్‌లు ఎగ్జిట్ పోల్స్‌పై స్పందించేందుకు నిరాకరిస్తుండటం బీజేపీ సర్కారు గెలుపును పరిశ్రమ కోరుకోవడం లేదా? అన్న అనుమానాలకు తావిస్తున్నది. మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా మే 23దాకా ఆగుదాం అన్న రీతిలో స్పందించారు. ఆ సంస్థ ముఖ్య ఆర్థికవేత్త సచ్చిదానంద్ శుక్లా సైతం ఎగ్జిట్ పోల్స్‌పై కాకుండా ఈ నెల 22-23 తేదీల్లో జరిగే అమెరికా రిజర్వ్ బ్యాంక్ సమీక్ష, 23-26న యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికలు, అమెరికా, జపాన్, యూరోజోన్‌ల పీఎంఐ గణాంకాలు, ఇతర అంతర్జాతీయ అంశాలను ప్రస్తావించారు.

# చిత్రభాను

## డార్లింగ్...సర్‌ప్రైజ్



హాయ్ డార్లింగ్స్ ఎలా ఉన్నారు? మంగళవారం మీకో సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాను. అదేమిటో నా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో చూసి తెలుసుకోండి అంటూ ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రభాస్ అందించబోయే ఆ సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని అందరూ ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ సాహో చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సుజీత్ దర్శకుడు. శ్రద్ధాకపూర్ కథానాయిక. యువీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన న్యూలుక్ పోస్టర్‌ను మంగళవారం ప్రభాస్ విడుదల చేయబోతున్నారు. బాహుబలి-2 అఖండ విజయం తర్వాత ప్రభాస్ నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. సాహో చాప్టర్-1, చాప్టర్-2 పేరుతో ఇప్పటికే విడుదల చేసిన మేకింగ్ వీడియోలకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ప్రభాస్ మరో సర్‌ప్రైజ్‌కు సిద్ధమవడంతో అభిమానులు ఖుషీ అవుతున్నారు. దాదాపు 300 కోట్ల భారీ వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్, హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## మనోహర సాగరకన్య



కేన్స్ చలన చిత్రోత్సవంలో భారతీయ తారలు తమ అందచందాలతో వీక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తున్నారు. ప్రతి ఏడాది కేన్స్ ఎర్రతివాచీపై సరికొత్త ఫ్యాషన్స్‌తో విలక్షణతను ప్రదర్శించే ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ ఆగమనం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. వారందరిని ఆనందపరవశుల్ని చేస్తూ ఆదివారం రాత్రి కేన్స్ రెడ్‌కార్పెట్‌పై ఐశ్వర్యరాయ్ నడయాడింది. సాగరకన్యలా ముస్తాబై ఆహుతుల్ని సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తింది. పసిడి వర్ణంతో తయారుచేసిన కలిడియోస్కోపిక్ క్రోమ్ గౌనులోమ తళుకులీనింది. ఫిష్‌కట్‌తో కూడిన ఈ వస్త్రధారణ అందరి ద ృష్టిని ఆకట్టుకుంది. లెబనీస్ డిజైనర్ జీన్ లూయిస్ సబాజీ రూపొందించిన ఈ ప్రత్యేకగౌను ఆదివారం కేన్స్ రెడ్‌కార్పెట్‌పై ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఐశ్వర్యరాయ్ తనయ ఆరాధ్య పసుపురంగు గౌనులో అమ్మతో పాటు రెడ్‌కార్పెట్‌పై నడిచి వచ్చింది.


72వ కేన్స్ చలన చిత్రోత్సవాలు ఫ్రాన్స్‌లోని రివేరా నది తీరంలో వైభవంగా జరుగుతున్నాయి. అంతర్జాతీయ తారల రాకతో కేన్స్ వేదిక క్రొంగొత్త శోభను సంతరించుకుంది. ఇప్పటికే భారత్ నుంచి కంగనారనౌత్, ప్రియాంకచోప్రా, దీపికాపదుకునే, హీనాఖాన్, హుమాఖురేషి హాజరై సందడి చేశారు. సోనమ్‌కపూర్‌తో పాటు మరికొంతమంది భారతీయ తారలు విచ్చేయబోతున్నారు. ప్రతి ఏడాది కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవానికి తప్పకుండా హాజరవుతుంటుంది ఐశ్వర్యరాయ్. పారిస్‌కు చెందిన ప్రఖ్యాత సౌందర్య ఉత్పత్తుల సంస్థ లారియల్‌కు ఐశ్వర్య ప్రచారకర్తగా వ్యవహరిసున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యురాలిగా కూడా ఐశ్వర్యరాయ్ పనిచేస్తున్నది.

## రాజు తప్పు చేస్తే..



జయప్రద, పూర్ణ, సాక్షిచౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం సువర్ణసుందరి. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతుంది ఉపశీర్షిక. సూర్య ఎమ్.ఎస్.ఎన్ దర్శకుడు. ఎమ్.ఎల్.లక్ష్మి నిర్మిస్తున్నారు. ఈ నెల 31న విడుదలకానుంది. సోమవారం హైదరాబాద్‌లో చిత్రబ ృందం పాత్రికేయులతో ముచ్చటించింది. దర్శకుడు మాట్లాడుతూ సూపర్ నేచురల్ థ్రిల్లర్ కథాంశమిది. అరుంధతి, మగధీర, బాహుబలి తరహాలో వినూత్నంగా ఉంటుంది. కామెడీకి ఆస్కారం లేకుండా ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగుతుంది. ఆరు వందల ఏళ్ల క్రితం ఓ రాజు చేసిన తప్పు నేటి తరాన్ని ఎలా వెంటాడింది? ఓ విగ్రహానికి సంబంధించిన రహస్యమేమిటన్నది అలరిస్తుంది. దర్శకుడిగా నాకు సంత ృప్తిని మిగిల్చింది అని తెలిపారు. మూడు కాలాల వ్యవధుల్లో సాగే కథ ఇదని, తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నామని నిర్మాత పేర్కొన్నారు. విజువల్‌గా, గ్రాఫికల్‌గా కన్నుల పండువగా ఉండే చిత్రమిదని సినిమాటోగ్రాఫర్ ఎలు మహంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైట్‌మాస్టర్ రామ్ సుంకర పాల్గొన్నారు.

## దేశభక్తి నేపథ్యంలో



ఎంతవారలైనా నేను ఊహించిన దానికన్నా పెద్ద విజయాన్ని సాధించింది. నటుడిగా, నిర్మాతగా నాకు చక్కటి సంత ృప్తిని మిగిల్చింది. ఈ విజయం అందించిన ప్రోత్సాహంతో మేజర్ చక్రధర్ పేరుతో మరో సినిమాను తెరకెక్కించనున్నాను అని అన్నారు జి.సీతారెడ్డి. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సమాజంలోని సమస్యలపై ఓ ఆర్మీ మేజర్ సాగించిన సమరంతో మేజర్ చక్రధర్ సినిమా సాగుతుంది. దేశభక్తితో పాటు కుటుంబ విలువలతో ముడిపడి ఉంటుంది. దర్శకుడు, నటీనటుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందిస్తాం. ఎంతవారలైనా చిత్రంలో నా పాత్రకు మంచి స్పందన లభించింది. అచ్చిరెడ్డి, మదన్‌తో పాటు ఇండస్ట్రీలోని పలువురు బాగుందని మెచ్చుకున్నారు. ఈ సినిమా తర్వాత తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో నటుడిగా పలు అవకాశాలు అభిస్తున్నాయి అని పేర్కొన్నారు.

## భయపెట్టే అభినేత్రి-2




ప్రభుదేవా, తమన్నా జంటగా నటిస్తున్న తాజా చిత్రం అభినేత్రి-2 ఈ నెల 31న విడుదలకు సిద్ధమవుతున్నది. విజయ్ దర్శకుడు. అభిషేక్ నామా, ఆర్.రవీంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకనిర్మాతలు చిత్ర విశేషాలు తెలియజేస్తూ అభినేత్రి చక్కటి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు సీక్వెల్‌ను కూడా విజయవంతం చేస్తారనే నమ్మకం ఉంది. వినోదం మేళవించిన హారర్ థ్రిల్లర్‌గా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే చిత్రమిది. నాయకానాయికలు ఎందుకు దయ్యాలుగా మారారనే అంశం ఆసక్తికరంగా ఉంటుంది. టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నది అన్నారు. నందితాశ్వేత, సప్తగిరి, సోనూసూద్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆయంక బోస్, సంగీతం: శామ్ సి.ఎస్.

## నాగకన్య ప్రేమకథ



గతంలో పాము కథాంశాలతో తెలుగు తెరపై వచ్చిన సినిమాలన్నీ ప్రతీకార నేపథ్యాలతో రూపొందాయి. వాటికి భిన్నంగా ఓ హ ృద్యమైన ప్రేమకథతో తెరకెక్కిన చిత్రమిది అని అన్నారు ఎల్.సురేష్. ఆయన దర్శకత్వం వహించిన చిత్రం నాగకన్య. జై, రాయ్‌లక్ష్మి, వరలక్ష్మిశరత్‌కుమార్, కేథరిన్ ప్రధాన పాత్రలను పోషించారు. తమిళంలో నీయా-2 పేరుతో రూపొందిన ఈ చిత్రాన్ని నిర్మాత కె.ఎస్.శంకర్‌రావు తెలుగులో అనువదిస్తున్నారు.. ఈ నెల 24న విడుదలకానుంది. దర్శకుడు ఎల్.సురేష్ మాట్లాడుతూ గతంలో తెలుగులో కళావర్‌కింగ్ అనే సినిమాకు దర్శకత్వం వహించాను. తొమ్మిదేళ్ల విరామం తర్వాత నాగకన్యతో మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకురావడం ఆనందంగా ఉంది. థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. గ్లామర్ హంగులకు తావులేని నటనకు ఆస్కారమున్న పాత్రలో రాయ్‌లక్ష్మి కనిపిస్తుంది. జై, వరలక్ష్మి, కేథరిన్ పాత్రలు కొత్తగా ఉంటాయి. ఐదు పాటలు, ఐదు పోరాట ఘట్టాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి అని అన్నారు. నలభై నిమిషాల పాటు సాగే గ్రాఫిక్స్ నవ్యానుభూతిని పంచుతాయి. కుటుంబమంతా కలిసి చూసే మంచి సినిమా ఇది అని నిర్మాత చెప్పారు.

# బీసీసీఐకి శుభవార్త.. ఎన్నికలు వస్తున్నాయ్!



దిల్లీ: బీసీసీఐకి శుభవార్త! ఎన్నాళ్లో వేచిన తరుణం వచ్చేసింది. బీసీసీఐ పాలక మండలికి అక్టోబర్ 22న ఎన్నికలు నిర్వహిస్తామని క్రికెట్ పాలకుల సంఘం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు నియమించిన అమికస్ క్యూరీ నరసింహాతో విస్తృత చర్చల తర్వాత సీఓఏ ఈ నిర్ణయం ప్రకటించింది. జస్టిస్ ఆర్ఎం లోధా కమిటీ సంస్కరణలు అమలు చేసేందుకు సుప్రీం కోర్టు 2017 జనవరిలో ఐదుగురు సభ్యులతో సీఓఏని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వివిధ రాష్ట్ర సంఘాలు దాఖలు చేసిన 80 మధ్యంతర అప్పీళ్లను పరిష్కరించేందుకు మార్చిలో నరసింహను సుప్రీం నియమించింది.

సీఓఏ చీఫ్ వినోద్‌రాయ్, డయానా ఎడుల్జీ, రవి తొర్గ్డే ఈ రోజు సమావేశం అయ్యారు. రాష్ట్ర సంఘాల ఎన్నికలు సెప్టెంబర్ 30 లోపు పూర్తిచేయాలని పేర్కొన్నారు. లోధా సిఫార్సులను 30 రాష్ట్ర సంఘాలు అమలు చేశాయని, మిగతావి తమ రాజ్యాంగాలను మారుస్తున్నాయని రాయ్ వెల్లడించారు. బీసీసీఐకి ఎన్నికలు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

సుప్రీం కోర్టు మమ్మల్ని నియమించినప్పుడు నా పాత్ర నైట్ వాచ్‌మన్ లాంటిదని చెప్పా. కానీ ఈ నైట్ వాచ్‌మన్ చాలా ఎక్కువ రోజులే ఉన్నాడు. మాకు అప్పగించిన పని ప్రత్యేకమైంది కాబట్టి సంతోషంగా ఉన్నాం. బీసీసీఐ, రాష్ట్ర సంఘాలు కొత్త రాజ్యాంగాన్ని ఆమోదించడం తప్పనిసరి. మాతో, అమికస్ క్యూరీ, కోర్టుతో వారికి ఇబ్బందులు ఎదురయ్యాయి. చివరికి వారికి బాధ్యతలు అప్పటిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపికైన కమిటీ దేశంలో క్రికెట్ పాలన చేపట్టాలని మేం కోరుకుంటున్నాం అని రాయ్ తెలిపారు.

# ఎన్నికల లెక్కింపునకు సర్వం సిద్ధం

- 22వ తేదీ నుండి 144వ సెక్షన్ విధింపు
- జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్



విశాఖపట్నం :ఈ నెల 23న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను భారత ఎన్నికల కమిషన్ నిబంధనల కనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ యు ఇంజనీరింగు కళాశాల ఆవరణలో ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పగడ్బందిగా పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 8గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని ముందు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్లు 15 అసెంబ్లీ మరియు పార్లమెంటరీ నియోజక వర్గాలకు 49793 పంపిణీ చేయగా ఈ టిపిబిఎస్ 16437 మొత్తం 66230 కాగా 20వ తేదీ నాటికి 39775 కార్యాలయానికి అందాయన్నారు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు సంబందించి నాలుగు టేబుల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతున్నప్పటికి, ఉదయం 8.30గంటలకు ఈవింల లెక్కింపు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపుకు సంబందించి జిల్లాలో 3పార్లమెంట్ నియోజకవర్గం15 అసెంబ్లీ నియోజక వర్గాలకు 33 గదులలో లెక్కింపు జరుగు తుందన్నారు. ఈ వి ఎం ల లెక్కింపు పూర్తయిన తరువాత అబ్జర్వర్ ల సమక్షంలో అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబందించి 5 ఈ వి ఎం ల వివి ప్యాట్ లను ర్యాండమైజేషన్ ద్వారా నీటిలను తీయడం జరుగుతుందన్నారు. అన్ని రౌండ్లు రాగానే కౌంటింగ్ బోర్డుల మీద డేటా మొత్తం వ్రాయడం జరుగుతుందన్నారు. అన్ని అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాలకు సంబందించి రౌండు వారీ లెక్కింపు పత్రాలు ఆర్ ఓ మరియు అబ్జర్వర్ సంతకాలు అయిన పిమ్మట బైటకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. నియోజక వర్గాల కౌంటింగ్ కు సంబంధించి 20 నుండి 23 రౌండ్లు అయ్యే అవకాశం ఉందన్నారు. అరకు పార్లమెంటు నియోజక వర్గానికి సంబందించి నాలుగు జిల్లాల నుండి సమాచారం రావల్సి ఉన్నందున ఫలితాలు ఆలస్యమైయ్యే అవకాశం ఉందన్నారు.

నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్రలడ్డా మాట్లాడుతూఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబందించి మొత్తం 1215మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో బందోబస్తు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు రోజున 144 సెక్షన్ విధించడం జరిగిందని ఎటువంటి ఊరేగింపులు దర్నాలకు అనుమతులు లేవన్నారు. నగరంలో రౌడీ షీటర్లు, నేరస్తులను బైండోవర్ చేయడం జరిగిందని, వాహనాలు మరియు లాడ్జిలను చెకింగ్ తో పాటు నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్ర పరిసరాలలో ఎన్నికల విధులను నిర్వహించే అధికారులు, సిబ్బంది తప్పించి వేరే ప్రజలకు కళాశాల ప్రాంగణంలోకి అనుమతులు లేవన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 22వ తేది నుండి నగరంలో అన్ని మధ్యం దుకాణాలను మూసివేసే విదంగా ఆదేశించామన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ఎలక్షన్ అబ్జర్వర్స్



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని చోడవరం కాన్సిస్ట్యుఎన్సీ ఎలెక్షన్ అబ్సర్వర్ అనీల్ కుమార్ మిశ్రా కుటుంబ సమేతంగా మరియు హెచ్ సి మోడీ, వీ కే దాహియా , కే సీ మీనా, జీకే పాండే మొదలగు ఎలక్షన్ అబ్సర్వర్స్ మంగళవారం దర్శించు కున్నారు . సింహగిరికి చేరుకున్న వీరికి అధికా రులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా . బేడా ప్రదిక్షణ, కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేసారు . అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్న వీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా, ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

# మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు



విశాఖపట్నం : భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 28వవర్ధంతి మంగళవారం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ముఖ్య అతిథిగా పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ దేశానికి కాంగ్రెస్‌పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంప గోవింద, హైదరా సింకా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిట్ పోల్స్ అంచనాలు
# తుది నిర్ణయం కాదు

- కేవలం ముందస్తు సూచన మాత్రమే
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

నాగ్‌పుర్: ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తుది నిర్ణయం కాదని, అయితే భాజపా మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్నదానికి సూచన అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఈ శుక్రవారం పీఎం నరేంద్ర మోదీ బయోపిక్ విడుదల కానున్న నేపథ్యంలో ఆ చిత్రానికి సంబంధించిన పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో మాట్లాడుతూ సోమవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తది నిర్ణయం కాదు. అవి ముందస్తు సూచనలు. చాలావరకు వాటి అంచనాలే తుది ఫలితాల్లో కనిపిస్తాయి అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు గడ్కరీ సమాధానమిచ్చారు.

ఆదివారం వివిధ మీడియా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను విడుదల చేశాయి. అవన్నీ ఎన్డీఏ విజయానికి అనుకూలంగా ఉన్న సంగతి తెలిసిందే. అలాగే తాను ప్రధాని మంత్రి పదవి రేసులో లేనని, కొత్త ప్రభుత్వం మోదీ నాయకత్వంలోనే ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే అనేక మార్లు దీనిపై స్పష్టత ఇచ్చాను. మోదీజీ నాయకత్వంలో ఎన్నికల్లో పోటీ పడ్డాం. ఆయనే ప్రధాని అవుతారు అని వెల్లడించారు. ఈ ఐదు సంవత్సరాల్లో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తమకు అనుకూలంగా వెలువడ్డాయని తెలిపారు. 2014 ఎన్నికల్లో మహారాష్ట్రలో సాధించిన సీట్లనే మరోసారి దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆల్ ఇండియా నం.1 డీలర్గా అవార్డ్ పొందిన పద్మజ సుజుకి




విశాఖపట్నం : సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రై. లి. వారి ఆథరైజ్డ్ డీలర్ పద్మజ సుజుకి 2018-19 సం.నికి గాను ఆల్ ఇండియా నం.1 డీలర్‌గా ఎంపిక చేయబడింది. సేల్స్‌లో , సర్వీస్‌లో దేశస్థాయిలో అత్యుత్తమంగా నిలిచినందుకు గాను పద్మజ సుజుకి కి ఈ అవార్డు దక్కింది.

ఈ సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సుజుకి డీలర్‌షిప్ కాన్ఫరెన్స్‌లో పద్మజ సుజుకికి అవార్డు ప్రదానం జరిగింది. వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ వరుణ్ దేవ్, పద్మజ సుజుకి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వినోద్ కుమార్ సి.ఇ.ఓ. అనూరాధ ఈ అవార్డు ను స్వీకరించారు..

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, పద్మజ సుజుకి విశాఖ మరియు కృష్ణా జిల్లాలలో 34 షోరూంలు మరియు సర్వీస్ సెంటర్స్ కలిగిన విస్తృత నెట్‌వర్క్, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన మా అత్యుత్తమ టీమ్ కనబరిచిన పట్టుదల కారణంగానే సం.నికి 20,000 పైగా అత్యధిక అమ్మకాలను సాధించ గలిగామని తెలిపారు.

# క్షణం... క్షణం... ఉత్కంఠం...

- మరో 24 గం.లలో తేలనున్న అభ్యర్ధుల భవితవ్యం
- ఫలితం తారుమారైతే....! పూడ్చుకునేదెలా...?
- గెలిచేదెవరు....?....ఓడేదెవరు...?
- సందట్లో సడేమియా....?

గాజువాక: గత నెల 11వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మరో 24 గం.లలో బ్యాలెట్ బాక్స్‌ల నుంచి బయటకు రానున్నాయి. క్షణం.. క్షణం.. ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో అధికార పగ్గాలు చేపడతామని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎవరి ధీమాతో వారు ఉన్నారు. వైకాపాయే ఈసారి అధికార పగ్గాలు చేపడతాయని ఎగ్జిట్‌పోల్స్ ఊదరగొడితుంటే, అత్యధిక స్థానాలతో మళ్లీ అధికారాన్ని కైవశం చేసుకుంటామని తెదేపా వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా వుంటే గాజువాక నియోజకవర్గం ఈసారి చరిత్రపుటలలో నిలవబోతోంది. జనసేన పార్టీ మొట్టమొదటిసారిగా ఎన్నికల పోటీలలో నిలవగా, సాక్షాత్తు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గాజువాక అసెంబ్లీ నుంచి బరిలో దిగి అందరి చూపు గాజువాక వైపు తిప్పుకునేలా చేశాడు. వైకాపా తరపున అసెంబ్లీ అభ్యర్ధిగా తిప్పల నాగిరెడ్డి మూడవసారి బరిలో దిగి చింపతి పేరుతో ఫలితంకోసం ఆశగా ఎదురు చూస్తుండగా... అభివృద్ధి మంత్రంగా అధికార పార్టీ అభ్యర్ధిగా బరిలో దిగిన సిట్టింగ్ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గట్టి ధీమాతో ఉన్నారు.

ప్రశ్నించేతత్వంతో పాటు, సభ్యత్వ నమోదు, తన సామాజికవర్గం మెండుగా ఉందని గంపెడు ఆశలతో గాజువాక నుంచి పవన్ కళ్యాణ్ బరిలోకి దిగి ప్రతిపక్ష, అధికార పక్షాలకు సవాల్ విసిరాడు. అయితే మూడు పార్టీల అభ్యర్ధులు గట్టిపోటీ నివ్వగా అభ్యర్ధులు మాత్రం నరాలు తెగే ఉత్కంఠను ఒకవైపు ఏదుర్కోంటూనే, మరోవైపు లెక్కలు వేసుకుంటున్నారు. ఎక్కడ ఓట్లు పడ్డాయో..? ఎక్కడ పడలేదో..? ఆపార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో అంచనాలు వేసుకుంటున్నారు. నాయకులు, కార్యకర్తలు ఒక్కోక్కరు ఓక్కోరకం ఫలితాలు చెప్పడంతో అభ్యర్ధులు ఆందోళన పడుతున్నారు.

అయితే ఈ సారి ఫలితాలు వైకాపాకు అనుకూలంగా ఉంటాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయడంతో గాజువాక వైకాపా వర్గంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.. ఎన్‌డి టివీ, కెకె సర్వే, రిపబ్లిక్ టివి, జన్‌కిబాత్, ఇండియా టుడే, ఏబీపి, మిషన్ చాణుక్య, న్యూస్-18లు వైకాపాయే విజయ దుందుభి మ్రోగిస్తుందని తెలపగా, లగడపాటీ సర్వే, మరో రెండు మూడు సర్వేలు తెదేపాకు అనుకూలంగా తెలిపాయి. సర్వేల పేరుతో అటు అభ్యర్ధులను, ప్రజలను తికమక పెట్టేందుకు కొంతమంది ఆడుతున్న నాటకమని, అయితే ఇక్కడ కాపు సామాజిక వర్గంలోను, సభ్యత్వ నమోదులోను మొదటి స్థానంలో ఉండడంతో పాటు కొత్త ఒరవడితో జనసేన ఎన్నికల బరిలో దిగిందని, తమ నాయకుడు గెలుపు తథ్యం అని ధీమాతో జనసైనికులున్నారు.

ఇదీలా వుంటే... గెలిచేదెవరో... ఓడేదెవరో... పక్కనబెడితే అసలు ఫలితం తారుమారైతే....? కుమ్మరించింది పూడ్చుకునేదెలా అని అభ్యర్ధులు మధన పడుతున్నట్లు తెలుస్తోంది. మూడు సార్లు ప్రయత్నించిన వైకాపా అభ్యర్ధి నాగిరెడ్డి ఈ సారి ఎలాగైన చట్టసభలో అడుగుపెట్టేందుకు భారీగానే కుమ్మరించినట్లు సమాచారం. ఇక అధికార పార్టీ అభ్యర్ధి అయితే కుమ్మరించింది ఎంతో తెలియని పరిస్థితి. ఫలితం తారుమారైతే ఇంత పెద్దమొత్తాన్ని పూడ్చుకోవాలంటే ఎలా అని తలలు పట్టుకుంటున్నారట. గెలిస్తే అంతకు మరింత సంపాదించగలం... ఓడితే కుదేలైపోయే పరిస్థితి దీనిని ఎలా సరిచేసుకోవాలని అభ్యర్ధులు మదనపడుతున్నట్లు వర్గీయులు గుసగుసలాడుకుంటున్నారట.

ఇదీలా వుంటే సందట్లో సడేమియా అన్నట్లు తమ అభ్యర్ధి గెలుపు ఖాయమని మేజార్టీ కోసమేనని పందెంరాయుళ్ళు జోరుగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. కోట్లలో పందె కాస్తు పందెంరాయుళ్ళు రెచ్చిపోతున్నట్లు ఊహాగానాలు వ్యక్తంమవుతున్నాయి. దినసరి కూలి నుంచి, బడావ్యాపార వేత్తల వరకు ఈ పందెంలో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.

ఏది ఏమైన ఈ సారి గాజువాక ఫలితాలు ఆశక్తిగా మారనున్నాయి. మరో 24 గంటలలో అభ్యర్ధుల భవితవ్యం గాజువాక ఓటర్ల ముందుకు రానున్న తరుణం ఆసన్నమైనది. కొన్ని సంస్థలు చేసిన ఎగ్జిట్ పోల్స్ సర్వే నిజమా..?......లేక ఓటరు నాడిని ఎవరు పసిగట్టలేరు అనేది నిజమా..? ఈ విషయం మరి కొన్నిగంటలలో తేలనున్నది. అంతవరకు వేచి చూడల్సిందే....






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com